# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

శనివారం
4 జనవరి
2025
పేజీలు 8

# గుంటూరు పల్నాడు




## ఇస్తామాకు సహకారం అందించండి

- సీఎం చంద్రబాబును కోరిన ఎమ్మెల్యేలు నసీర్, ధూళిపాళ్ల
- సానుకూలంగా స్పందించిన సీఎం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

మైనారిటీల అభ్యున్నతికి, సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు కట్టుబడి ఉన్నారని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. శుక్రవారం వెలగపూడి సత్యవాలయంలో సీఎం చంద్రబాబు నాయుడుని పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రతో సహా నసీర్ కలిశారు. ఈ నెల 11, 12, 13 తేదీల్లో నంబూరులో నిర్వహించనున్న ముస్లింల ఇస్తామ కార్యక్రమానికి ప్రభుత్వం తరఫున నిధులు కేటాయించాలని సీఎంకు విన్నవించారు. ఈ కార్యక్రమానికి సుమారు లక్ష మందికిపైగా ముస్లిం సోదరులు హాజరయ్యే అవకాశం ఉందని, ఇది ముస్లింలకు ప్రత్యేకమని వివరించారు. ఇప్పటికే మైనారిటీ కోసం కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని, ఇస్తామ వంటి కార్యక్రమాలకు ప్రభుత్వ సహకారం అందించాలని కోరారు. దీనిపై సీఎం చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారు. తెలుగుదేశం పార్టీకి మైనారిటీలు వెన్నెముకగా నిలిచారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన కొద్ది నెలల్లోనే మైనారిటీ కార్పొరేషన్ ద్వారా ముస్లింల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఇమామ్ లకు రూ.10 వేలు, మౌజన్లను రూ.5 గౌరవ వేతనం అందిస్తున్నామని తెలిపారు. ఇది రాష్ట్రంలోని ఐదు వేల మసీదుల్లో పని చేస్తున్న ఇమామ్ లు, మౌజన్లకు మిగతా 3వ పేజీలో

విద్యాశాఖలో సరికొత్త మార్పులు తెచ్చేందుకు రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సరికొత్త ఆలోచనకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా ప్రత్యేక బస్సు పాఠశాల వద్దకు వెళ్లి నూతన టెక్నాలజీ పై సరికొత్తగా బోధన చేస్తుంది. ఇందుకోసం విద్యాశాఖ అధికారులతో ఇప్పటికే ప్రభుత్వం సమీక్ష జరిపి పక్కా ప్రణాళిక రూపొందించేందుకు ఆదేశాలు ఇచ్చింది. ఇందుకోసం ప్రఖ్యాత సాఫ్ట్ వేర్ సంస్థ ఇన్ఫోసిస్ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ఏపీ మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్ అనే సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, రోబోటిక్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ పై అవగాహన కల్పించేలా ఈ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. నమూనా వాహనాన్ని పరిశీలించిన మంత్రి లోకేష్ పైలెట్ ప్రాజెక్టు కింద తన సొంత నియోజకవర్గం మంగళగిరిని ఎంపిక చేసుకున్నారు. నిర్ణయించిన లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తారు. నెలకు 4800. విద్యార్థులకు బ్యాచ్ కి 20 మంది చొప్పున ఎంపిక చేసి శిక్షణ ఇచ్చేలా ప్లాన్ చేశారు...

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



# ఆయన ఆలోచన అదుర్స్..!

- మంత్రి లోకేష్ సరికొత్త ఆలోచన
- విద్యార్థుల భవిష్యత్తుకు మరో పైలెట్ ప్రాజెక్ట్
- నూతన టెక్నాలజీ పై సరికొత్త బోధన
- ఇన్ఫోసిస్ సహకారంతో ముందుకు వెళ్లే ఆలోచన

మంగళగిరి కోసం మరో పైలట్ ప్రాజెక్టు రాష్ట్రంలో విద్యార్థులు భవిష్యత్ సాంకేతికతపై అవగాహన పెంచుకునేలా ఇన్ఫోసస్ సమకూర్చిన ప్రత్యేక బస్సు పాఠశాలల వద్దకు వెళ్లి టెక్నాలజీపై ప్రయోగాత్మకంగా బోధిస్తుంది. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేశ్ మరో వినూత్న ఆలోచనకు కార్యరూపమిచ్చారు. ఆధునిక టెక్నాలజీపై మిగతా 3వ పేజీలో

# పెండింగ్ రెవెన్యూ, భూ సమస్యల్ని పరిష్కరించాలి

**చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు వెల్లడి - మంగళగిరిలో ప్రాంతీయ రెవెన్యూ అధికారుల సదస్సులో పాల్గొన్న చీఫ్ జీవి**

వినుకొండ మేజర్ న్యూస్ : నియోజకవర్గానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ, భూ సమస్యలు వేగంగా పరిష్కరించాలని మంత్రి అనగాని, సీసీఎల్ఏకు విజ్ఞప్తి చేశారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న అగ్రహారం భూములకు పట్టాలు, డీఫారెస్ట్ – భూములకు హద్దులు నిర్ణయం, పట్టాలు, భూ కబ్జాదారులపై దర్యాప్తు చేసి చర్యలు సహా అన్ని రెవిన్యూ సమస్యలను ఒక కొలిక్కి తీసుకుని రావాలని కోరారు. అందుకు సంబంధించి కొంతకాలంగా వినుకొండ నియోజకవర్గంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో, తన దృష్టికి వచ్చిన సమస్యలపై జీవీ ఆంజనేయులు మంత్రి అనగాని, సిసోదియా దృష్టికి తీసుకెళ్లారు. మంగళగిరిలోని ఏపీఐఐసీ భవనంలో శుక్రవారం ప్రాంతీయ రెవెన్యూ అధికారుల సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి




సిసోదియా, సీసీఎల్ఏ ఛైర్మన్ జయలక్ష్మి, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, జోన్ 3 జిల్లాల కలెక్టర్లు, జేసీలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు హాజరయ్యారు. ఇటీవల నిర్వహించిన రెవెన్యూ మిగతా 3వ పేజీలో



# నేటి నుంచి ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం

- పథకాన్ని ప్రారంభించిన మంత్రి లోకేష్
- మధ్యాహ్నం భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు
- రాష్ట్రంలో ఈ పథకం అమలుకు రూ.29.39 కోట్ల బడ్జెట్ కేటాయింపు





రాష్ట్రంలో ఇంటర్ విద్యార్థులకు నేటి నుంచి మధ్యాహ్నం భోజన పథకాన్ని అమలు చేయనున్నారు. ఇందుకోసం ఏర్పాట్లు చేశారు. ఈ పథకానికి డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం పేరు పెట్టారు. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ పథకాన్ని నేడు విజయవాడలోనే పాయకరావుపేట కళాశాల నుంచి ప్రారంభం చేసేలా సన్నాహాలు చేశారు. దీంతో ఇంటర్మీడియట్ చదువుతున్న పేద విద్యార్థుల్లో ఆనందం వెల్లి విరుస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా 475 కళాశాలలో ఈ పథకం అమలవుతుంది... ఇంటర్ విద్యార్థులకు పౌష్టికాహారం అందజేయటం వల్ల హాజరు శాతం కూడా పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది...

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని దాదాపు 475 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదువుతున్న ఇంటర్ విద్యార్థులకు సైతం మధ్యాహ్న భోజన పథకం అమలు చేసేందుకు కూటమి సర్కార్ ముహూర్తం ఫిక్స్ చేసింది. నేడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని విజయవాడ పాయకాపురం కళాశాల నుంచి ప్రారంభం కానుంది. రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూటమి సర్కార్ గుడ్‌న్యూస్ చెప్పింది. అన్ని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకం అమలుకు జీవో విడుదల చేసింది. పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ జీవో ఎంఎస్ నెంబర్ 40ను జారీ చేశారు. దీంతో రేపటి నుంచి ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలుకు రంగం సిద్ధమవుతుంది. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని శనివారం నేడు విజయవాడ పాయకాపురం కళాశాల నుంచి ప్రారంభించనున్న విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 475 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఉచిత భోజన పథకం అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ పథకం అమలుకు రూ. 29. 39 కోట్లు బడ్జెట్ కేటాయించినట్లు వెల్లడించారు. మొత్తం 11,028 మంది ఇంటర్ విద్యార్థులకు ప్రయోజనం చేకూరనున్నట్లు తెలిపారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు మిగతా 3వ పేజీలో

## చిలకలూరిపేటలో గొంతు కోసి దారుణ హత్య

**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



చిలకలూరిపేట పట్టణంలో శాంతి నగర్ కి చెందిన పాలపర్తి నాగరాజు ఏ తిమ్మిరి, 40 సం.లు వ్యక్తి పట్టణంలో డైక్మెన్ కాలని కి చెందిన అక్కల చెంచయ్య భార్య అక్కల నన్ని తో అక్రమ సంబంధం ఏర్పరుచుకున్నాడు. ఈ క్రమంలో సుమారు నెల రోజులు నుండి అక్కల నన్ని తన భర్త చెంచయ్య ను వదిలేసి పాలపర్తి నాగరాజుతో కలిసి సుభానీ నగర్, పాత అయ్యప్ప స్వామి గుడి దగ్గరలో ఇల్లు అద్దెకు తీసుకుని ఉంటున్నారు. నాగరాజ పై కక్ష పెంచుకున్న చెంచయ్య తన అన్న కుమారుడు అక్కల ప్రభు దాసుతో కలిసి గురువారం రాత్రి 9.15 గంటలు సమయంలో నాగరాజును తను నివాసం ఉన్న రేకుల ఇంటిలో చాకుతో గొంతు కోసి చంపినాడు. పట్టణ అర్బన్ సీఐ రమేష్ దర్యాప్తు చేస్తున్నారు.

## సావిత్రి బాయి పూలే ఆలోచనలే మాకు స్ఫూర్తి

**ఎమ్మెల్సీ, స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు లేళ్ళ అప్పిరెడ్డి**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



సామాజిక రుగ్మతలు రూపుమాపి, స్త్రీ సమానత్వ సాధనకై తన జీవితాంతం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే అని శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు లేళ్ళ అప్పిరెడ్డి కీర్తించారు. నాడు ఆమె వేసిన తొలి అడుగులే నేడు మహిళలు అన్ని రంగాల్లో వేస్తున్న ముందడుగులుగా ఆయన అభివర్ణించారు. ఆమె ఆశయ సాధనే స్ఫూర్తిగా తీసుకుని స్ఫూర్తి ఫౌండేషన్ ద్వారా విద్యా కాంతులతో పేదరికపు చిమ్మ చీకట్లు తొలగించేందుకు తమ వంతు కృషి చేస్తున్నట్లు ఆయనవెల్లడించారుభారత దేశ మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా మహిళా ప్రగతి ప్రాంగణంలోని ఎస్టీ బాలికల వసతి గృహంలో స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. దీనికి ముందుగా సావిత్రి బాయి పూలే చిత్రపటానికి ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ ముఖ్య నేతలు, కార్పొరేటర్లతో కలిసి బాలికలకు దుప్పట్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, భారతదేశంలో మహిళా విద్యకు పెద్దపీట వేస్తూ అట్టడుగు వర్గాలకు చెందిన స్త్రీలు చదువుకునేందుకు ఆమె పాఠశాలలు ప్రారంభించి దాని సాఫల్యం కోసం సత్యశోధక సమాజాన్ని స్థాపించిన ధీరోదాత్తురాలుగా సావిత్రి బాయి పూలేని కొనియాడారు. బాల్య వివాహాలను నిర్మూలించడం, మూఢనమ్మకాలను రూపుమాపటంతో పాటు వితంతు పునర్వివాహం కోసం అహరహరం శ్రమించిన సావిత్రి బాయి పూలే దేశం గర్వించదగ్గ శక్తివంతురాలని పేర్కొన్నారు. మహిళా సాధికారతకు నిలువెత్తు నిదర్శనమన్నారు.

అణగారిన వర్గాలు, ప్రత్యేకించి మహిళలు సమాజంలోని మిగిలిన వారితో సమానంగా హక్కులు, గౌరవం పొందడానికి విద్య మాత్రమే సరైన మాధ్యమం అని విశ్వసించడమే కాక విద్య మరియు అక్షరాస్యత రంగంలో మహిళల అభ్యున్నతి కోసం.. మహిళా విద్యను ముందుకు తీసుకెళ్ళడం కోసం.. కృషి చేసిన సావిత్రి బాయి పూలే జయంతి ఈ తరంలో చదువుతున్న విద్యార్థినులందరికీ ఎంతో ముఖ్యమైన రోజని ఆయన వ్యాఖ్యానించారు. అంతటి ప్రాధాన్యత గల సావిత్రి బాయి పూలే జయంతిని విద్యార్థినుల సమక్షంలో జరుపుకోవడం సంతోషించదగ్గ అంశమని ఆయన అభిప్రాయపడ్డారు. సావిత్రి బాయి పూలే ఆలోచనల మేరకు ఆమె ఆశయాలను సాధించే క్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ ఎళ్ళవేళలా ముందుంటుందని లేళ్ళ అప్పిరెడ్డి స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి బందా రవీంద్రనాథ్, కార్పొరేటర్లు అడకా పద్మావతి, అచ్చాల వెంకటరెడ్డి, షేక్ రోషన్, ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి), గురవయ్య, పాపతోటి అంబేద్కర్, దూపాటి వంశీ, పడాల సుబ్బారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, గీతా మందిరం చైర్మన్ వెలుగూరి రత్నప్రసాద్, మాదిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరిశపోగు శ్రీనివాసరావు, నూనె ఉమామహేశ్వరరెడ్డి, కాకి శ్రీను, సురసాని వెంకటరెడ్డి, బెంజిమన్, సింగు నరసింహారావు, చల్లా కోటి, వెంకటరమణ, బాజీ, ఆలా కిరణ్, సుబ్బరాజు, రత్నకుమారి, రమణి, దుర్గ, ప్రసన్న, సుశీలరావు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**-నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్ చార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు**




**మంగళగిరి, మేజర్ న్యూస్:** జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఇటీవల జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సమక్షంలో మంగళగిరి ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరిన వైసీపీ నేత గంజి చిరంజీవి తో కలిసి శుక్రవారం బైపాస్ రోడ్డులోని జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఓడిపోయినా మంగళగిరి నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి నియోజకవర్గంలోని గ్రామాలలో సమస్యలు తెలుసుకున్న మంత్రి నారా లోకేష్ మంగళగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధి దిశగా మంత్రి నారా లోకేష్ పరిపాలన సాగుతుందన్నారు. గతంలో మున్సిపల్ చైర్మన్ గా,మాజీ ఆప్కో చైర్మన్ గా, పదవీ బాధ్యతలు నిర్వహించిన గంజి చిరంజీవి పవన్ కళ్యాణ్ గారి సమక్షంలో జనసేన పార్టీ లో చేరటం శుభ పరిణామం అన్నారు. అధిష్టానం పిలుపుమేరకు కట్టుబడి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఏకాభిప్రాయంతో పనిచేస్తామని అన్నారు. గంజి చిరంజీవి మాట్లాడుతూ రాష్ట్రంలో మారుమూల ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజన ప్రజలను స్వయంగా పవన్ కళ్యాణ్ వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నారని చెప్పారు. వారు చేస్తున్న కృషిని ఆదర్శంగా తీసుకొని జన సైనికులతో కలిసి పార్టీ అభివృద్ధికి, ప్రజాసేవ చేసేందుకు పార్టీలో చేరినట్లు చెప్పారు. అనేక సంవత్సరాలుగా మంగళగిరిలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం ఎన్నో పోరాటాలు జరిగాయని చెప్పారు. మంత్రి నారా లోకేష్ గెలుపుతో వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి ఆమోదం లభించిందన్నారు. రానున్న రోజుల్లో చిల్లపల్లి శ్రీనివాసరావు, జనసైనికులతో కలిసి పని చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు.

ఈ సమావేశంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బేతపూడి విజయ్ శేఖర్, ప గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కోమలి, ఎంటీఎంసీ అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతీరావు, మంగళగిరి మండల అధ్యక్షులు వాసా శ్రీనివాసరావు, తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరావు, దుగ్గిరాల మండల అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు, తాడేపల్లి పట్టణ సీనియర్ నాయకులు అంబటి తిరుపతిరావు, మంగళగిరి పట్టణ యువజన అధ్యక్షుడు షేక్ ఖైరుల్లా, ఎంటీఎంసీ మైనార్టీ సెల్ కోఆర్డినేటర్ షేక్ సుభాని, జనసేన పార్టీ సీనియర్ నాయకులు దాసరి శివ నాగేంద్రం, చిట్టెం అవినాష్, సాయి కృష్ణ, ఎంటీఎంసీ కార్యదర్శులు తిరుమలశెట్టి మురళీకృష్ణ, బళ్ళ ఉమామహేశ్వరరావు, తదితరులుపాల్గొన్నారు.

## ఆధునిక హంగులతో పివికే నాయుడు మార్కెట్ నిర్మాణం : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



గుంటూరులోని పీవీకే నాయుడు మార్కెట్ అభివృద్ధి పై మున్సిపల్ కార్పొరేషన్ లో ఎమ్మెల్యే గళ్ళా మాధవి, కమీషనర్ పులి శ్రీనివాసులు అధ్యక్షతన శుక్రవారం సమీక్షా సమావేశం జరిగింది. ఎమ్మెల్యే గళ్ళా మాధవి, కమీషనర్ పులి శ్రీనివాసులు పాల్గొని మార్కెట్ లోని వ్యాపారులతో చర్చించారు. ఆధునిక హంగులతో మార్కెట్ ను ఏ విధంగా అభివృద్ధి చేయబోతున్నారనేది వివరించారు. నూతన మార్కెట్ ని నిర్మిస్తున్న తరుణంలో వ్యాపారుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. కొత్తగా నిర్మిస్తున్న మార్కెట్ లో తమకి 374 షాపులు కావాలని ఎమ్మెల్యే, కమీషనర్ దృష్టికి వ్యాపారులు తీసుకువచ్చారు. మార్కెట్ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి అయ్యే వరకు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రత్యామ్నాయ ప్రదేశం చూపించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే గళ్ళా మాధవి మీడియాతో మాట్లాడుతూ పీవీకే నాయుడు మార్కెట్ అభివృద్ధిలో భాగంగా డీపీఆర్ పూర్తయి,టెండర్ల ప్రక్రియ తుది దశలో ఉందని చెప్పారు. మొత్తం 152 కోట్ల వ్యయంతో, 8 ఫ్లోర్ లతో మార్కెట్ కాంప్లెక్స్ నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ఇందులో రెండు ఫ్లోర్ లు సెల్లార్ లు, 2 ఫ్లోర్ లు కూరగాయల వ్యాపారులకు, మరో రెండు ఫ్లోర్ లు నగరపాలక సంస్థ కార్యాలయం, మిగిలిన ఫ్లోర్ లలో కొన్ని వ్యాపార సంస్థలు ఉంటాయని అన్నారు. ఈ మార్కెట్ నిర్మాణం పూర్తి అయితే రైతులు, వ్యాపారులకు ఎంతగానో మేలు జరుగుతుందని వారు వెల్లడించారు. రెండేళ్ల లోపు నిర్మాణం పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అత్యాధునిక సౌకర్యాలతో త్వరలోనే మార్కెట్ ని ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని వస్తామని ప్రకటించారు. మెరుగైన సౌకర్యాలతో 374 మందికి షాపులు ఇస్తామని పేర్కొన్నారు. మార్కెట్ పూర్తి అయ్యే వరకు కూరగాయల వ్యాపారులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

## మహిళా ప్రధానోపాధ్యాయులకు సత్కారం



**మంగళగిరి టౌన్, మేజర్ న్యూస్ :** జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణ యూటీఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం పలువురు మహిళా ప్రధానోపాధ్యాయురాలను ఘనంగా సత్కరించారు. సీకె హైస్కూల్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఏవీఎస్ వరలక్ష్మి, కుప్పురావు కాలనీ మున్సిపల్ ప్రైమరీ ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి కే నిర్మలను ఆయా హైస్కూల్స్ ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ అధ్యక్షులు సైదా నాయక్ మాట్లాడుతూ భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయుని సావిత్రిబాయి పూలే గౌరవార్ధం జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ప్రధానోపాధ్యాయురాలుగా విశిష్ట సేవలు అందిస్తున్న శ్రీమతి వరలక్ష్మి, కె నిర్మల లను సన్మానించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి ఎన్ వి శివరామిరెడ్డి, కోశాధికారి ఎస్ కే రహమాన్, జిల్లా నాయకులు ఎం కోటిరెడ్డి, నాయకులు ఎస్ కె లక్ష్మీప్రసన్న, యు ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలేకు ఘన నివాళులు



**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** పట్టణములోని భారతీయ జనతా పారీ కార్యాలయంలో సావిత్రి బాయి పూలే జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఆమె చిత్రపటానికి భారతీయ జనతా పార్టీ నాయకులు ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఓబిసి పట్టణ అధ్యక్షులు కుప్పం కళ్యాణదుర్గారావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అన్నపరెడ్డి లక్ష్మణ్, కార్యాలయం కార్యదర్శి గుమ్మ బాలకృష్ణ మైనార్టీ మోర్చా మండల అధ్యక్షులు పోతవరం సుభాని, ఓబిసి కార్యదర్శి జోలపురం రాయుడు, తదితర నాయకులు పాల్గొన్నారు.

**దుర్గి మండలం ధర్మవరంలో..**

దుర్గి మేజర్ న్యూస్ : పల్నాడు జిల్లా దుర్గి మండలంలో ధర్మవరం గ్రామం నందు భారతదేశపు తొలి ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త, కవయిత్రి సావిత్రి బాయిపూలే జయంతి వేడుకలును దళిత బహుజనఫ్రంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా జనరల్ సెక్రటరీ వడ్డే మధుసూధనరావు సావిత్రి బాయిపూలే చిత్రపటానికి పూల మాలలువేసి ఘన నివాళి అర్పించారు.

# జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్లీనరీ

**మార్చి 12, 13, 14 తేదీల్లో పిఠాపురం నియోజక వర్గంలో ప్లీనరీ**

**జనసేన పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిర్ణయం**

**మంత్రి నాదెండ్ల ఆధ్వర్యంలో కోర్ కమిటీ సమావేశం**



**గుంటూరు జిల్లా నేటిదినపత్రిక సూర్య బ్యూరో**

జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మూడు రోజులపాటు ప్లీనరీ నిర్వహించాలని పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్ణయించారు. మార్చి 12, 13, 14 తేదీల్లో పిఠాపురం నియోజక వర్గంలో ప్లీనరీ నిర్వహించనున్నారు. పవన్ దిశానిర్దేశం మేరకు పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం విజయవాడలో కోర్ కమిటీ సమావేశమైంది. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "2014 మార్చి 14న విశాల దృక్పథంతో, ప్రజాహితం కోసం పవన్ జనసేన స్థాపించారు. పార్టీ ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా బలంగా నిలిచారు. ఈ రోజు కూటమి ప్రభుత్వ స్థాపనలో జనసేన పాత్ర క్రియాశీలకమైనది. ఈ క్రమంలో పార్టీ ఆవిర్భావ వేడుకలను మూడు రోజులపాటు నిర్వహించబో తున్నాము. పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలు ప్రజలకు ఏ విధంగా చేరాయో వివరిస్తూ తదుపరి ఏ విధంగా ముందుకు వెళ్లాలో నిర్దేశించేలా ప్లీనరీ సాగాలి. ఇందుకోసం పార్టీ నాయకులు, మేధావుల నుంచి సూచనలు, సలహాలు తీసుకుం టారు. ప్లీనరీ నిర్వహణకు వివిధ కమిటీలు నియమించుకోవాలి. వారందరినీ సమన్వయం చేసుకొంటూ పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సూచనలకు అనుగుణంగా ముందుకు వెళ్తామన్నారు. 12 వ తేదీ ఉదయం ప్లీనరీ ప్రారంభోత్స కార్యక్రమం డెలిగేట్స్ తో ఉంటుంది. 14వ తేదీ బహిరంగ సభ ఉంటుంది. ఈ మూడు రోజులూ వివిధ అంశాలపై చేపట్టే చర్చాగోష్ఠులు ప్రజోప యోగంగా ఉండేలా ఆలోచన చేస్తున్నాం" అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, లోక్ సభ సభ్యుడు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, ఎమ్మెల్యేలు పంతం నానాజీ, లోకం మాధవి, అరవ శ్రీధర్, బొలిశెట్టి శ్రీనివాస్, ఎం.ఎస్.ఎం.ఈ. చైర్మన్ టి.శివశంకర్, పార్టీ నేతలు బి.మహేందర్ రెడ్డి, నేమూరి శంకర్ గౌడ్, కోన తాతారావు, కళ్యాణం శివ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

# లిసంక్రాంతికి వన్నె తెచ్చేలా సంబరాలు : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు ఎన్టీఆర్ స్టేడియంలో సంక్రాంతి పండగకు వన్నె తెచ్చేలా సంబరాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబోతున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. శుక్రవారం గుంటూరు ఎన్టీఆర్ స్టేడియంలో నగరపాలక సంస్థ తరపున నిర్వహించబోయే సంక్రాంతి సంబరాల నిర్వహణ పై ఎమ్మెల్యే గళ్ళా మాధవి, కమిషనర్ పులి శ్రీనివాసులు నేతృత్వంలో అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. కార్యక్రమ నిర్వహణ పై అధికారులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి పలు సూచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే గళ్ళా మాధవి మీడియాతో మాట్లాడుతూ తెలుగువారి అతిపెద్ద పండుగ సంక్రాంతికి దేశ, విదేశాల నుండి సొంత ఊళ్ళకి వచ్చి జరుపుకుంటారని, ఎన్డీయే కూటమి ప్రభుత్వం అదే విధంగా ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నిర్వహించబోతున్న తొలి సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటే విధంగా నిర్వహించబోతున్నామన్నారు. తెలుగుదనం ఉట్టిపడేలా ముగ్గుల పోటీలు మొదలుకొని ఎన్నో రకాల సాంస్కృతిక కార్యక్రమాలు 4 రోజుల పాటు ఘనంగా నిర్వహించబోతున్నామని,




ఎన్టీఆర్ స్టేడియంలో మునుపెన్నడూ జరగని విధంగా సంక్రాంతి సంబరాలు జరగబోతున్నాయని ప్రజలందరూ తమ సహాయ, సహకారాలు అందజేయాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజలకు ఏటువంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేలా ప్రణాళికలు రూపొందించుకోని, ఎన్డీయే కూటమి ప్రభుత్వం చాలా అద్భుతముగా సంక్రాంతి సంబరాలు నిర్వహించింది అనిపించేలాగా నిర్వహిస్తామని ఎమ్మెల్యే మాధవి పేర్కొన్నారు.

# పెండింగ్ రెవెన్యూ, భూ సమస్యల్ని పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

సదస్సుల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారం, ప్రజల సంతృప్తి, పెండింగ్ అంశాలతో పాటు పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా వినుకొండకు సంబంధించి అన్ని వివరాలతో కూడిన వినతిపత్రాన్ని జీవీ మంత్రి, అధికారులకు అందించారు. బొల్లాపల్లి, ఈపూరు, నూజెండ్ల, వినుకొండ మండలాల్లోని గుమ్మనపాడు, అంగలూరు, తిమ్మాపురం, వీ అప్పాపురం, కొండ్రప్రోలు, శివాపురం, నాగులవరం అగ్రహారం భూముల విషయంలో రైతులు సాగు చేసుకుంటున్నా పట్టాలేక ఇబ్బందులుపడుతున్నారని తెలిపారు. అందుకు సంబంధించిన సర్వే, గెజెట్ ప్రచురణ, గ్రామాల హద్దుల నిర్ణయం, రికార్డుల్లో మార్పులు, ల్యాండ్ పార్సిల్ మాప్ లు అన్ని పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అలానే నూజెండ్ల, ఈపూరు మండలాల్లోని ముర్తిజాపురం, పమిడిపాడు, గుండెపల్లి గ్రామాల్లో డీఫారెస్ట్ భూముల హద్దుల నిర్ణయం, పట్టాల పంపిణీ వేగంగా చేపట్టాలన్నారు. 1975 నుంచి అపరిష్కృతంగా ఉన్న ఈ భూముల విషయంలో ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ కొర్రీలు, వాగు పోరంబోకుగా పేర్కొనడం వంటి అంశాలు సరి చేయాలని కోరారు. ఇదే సమయంలో వినుకొండ మండలం తిమ్మాయపాలెం, వెంకుపాలెం, జాలలపాలెం గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు భారీ ఎత్తున భూ అక్రమాలు చేశారని, నాడు ఎమ్మెల్యే గా అధికారాన్ని అడ్డం పెట్టుకుని భూములు చెరబట్టారని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే, అతడి అనుచరులు సాగుదార్లను 22ఏ పేరు బెదిరించి 152 ఎకరాలకు పైగా భూములు లాక్కున్నారని తెలిపారు. వీటితో పాటు అటవీ, ప్రభుత్వ భూములు ఆక్రమించారని, వాటన్నింటిపై దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవడంతో పాటు భూములు రికవరీ చేయాలని కోరారు . అలానే నియోజకవర్గం వ్యాప్తంగా అభ్యంతరాల్లేని భూముల్ని 22ఏ జాబితా నుంచి తొలగించా లని విజ్ఞప్తి చేశారు. మిగులుభూములు గుర్తించి డీకే పట్టాల ద్వారా భూమి లేని పేదలకు అందిం చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని రెవిన్యూ గ్రామాల్లో సమగ్ర రీ సర్వే నిర్వహించడం ద్వారా భూ సమస్యలు లేకుండా చూడాలన్నారు. వీటన్నింటి కోసం కలెక్టరేట్, ఆర్డీవో, తహసీల్దా ర్ కార్యాలయాల వరకు ఉన్న ఖాళీలు భర్తీ చేయాలని, పేదలకు 2 సెంట్ల ఇళ్ల స్థలాల పంపిణీకి కూడా చర్యలు తీసుకోవాలని మంత్రి అనగానికి సమర్పించిన వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు.

## ఘనంగా తోట నరసయ్య జన్మదిన వేడుకలు నిర్వహించిన జనసేన కార్యకర్తలు



**రాజుపాలెం మేజర్ న్యూస్ :** మండలంలోని జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం రాజుపాలెం మండల జనసేన పార్టీ అధ్యక్షులు తోట నరసయ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు, ముందుగా కొల్లూరు ఆంజనేయ స్వామి టెంపుల్‌లో ఉదయాన్నే తోట నరసయ్య జన్మదిన సందర్భంగా పూజా కార్యక్రమాలు, అర్చనలు చేయించిన జనసేన కార్యకర్తలు, తదనంతరం మండలంలోని కొండమోడు దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనాధాశ్రమంలో వృద్ధులకు పిల్లలకు బ్రేక్ఫాస్ట్ అందించి అక్కడినుండి రాజుపాలెం మండల జనసేన పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని రాజుపాలెం మండల జనసేన పార్టీ అధ్యక్షులు తోట నరసయ్య జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తోట నరసయ్య పార్టీకి ఎనలేని సేవ చేశారని, ఎవరు పిలిచినా వెళ్లి పరామర్శించే వాడని, ఎవరికి ఆపద అన్నా నేను ఉన్న అని సహాయం చేసేవాడిని కొని ఆడారు, రాబోయే రోజుల్లో వారికి మరిన్ని పెద్ద పదవులు రావాలని ఆకాంక్షించారు, అందరూ తోట నర్సయ్యకి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్తలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి మరో రూ. 85.84కోట్లు కేటాయిస్తూ ఉత్తర్వుల్లో సర్కార్ పేర్కొంది. ఈ పథకం అమలుకు ఇంటర్ విద్య డైరెక్టర్, మధ్యహ్న భోజన కార్యక్రమం డైరెక్టర్‌లు అన్ని ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ ఉత్తర్వులతో పాటు మధ్యాహ్న భోజన గైడ్ లైన్స్ ను వెల్లడించింది. దారిద్రరేఖకు దిగువున ఉన్న, పేదరికంలో ఉన్న విద్యార్థులకు ఈ స్కీమ్ వర్తిస్తుందని మంత్రి నారా లోకేష్ తెలిపారు. మధ్యహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతో పాటు ఆరోగ్యం, అన్ని విధాల అభివృద్ధి సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన పథకం ద్వారా పౌష్టికాహారం అందడంతో పాటు హాజరు శాతం పెరిగే అవకాశం ఉందని ప్రభుత్వం భావిస్తుందని పేర్కొన్నారు.

## ఇస్తామకు సహకారం అందించండి

(మొదటి పేజీ తరువాయి)

వర్తిస్తుందని వివరించారు. ఇస్తమా కార్యక్రమానికి ప్రభుత్వ సహకారం అడిగిన వెంటనే సానుకూలంగా స్పందించిన సీఎం చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యేలు నసీర్, ధూళిపాళ్ల నరేంద్ర కృతజ్ఞతలు తెలిపారు.

## ఆయన ఆలోచన అదుర్స్..!

(మొదటి పేజీ తరువాయి)

పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు అవగాహన కల్పించేలా ప్రఖ్యాత సాఫ్ట్ వేర్ కంపెనీ ఇన్ఫోసిస్ సహకారంతో ఏపీ రాష్ట్ర ప్రభుత్వం 'ఏపీ మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్' అనే కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అందుబాటులోకి వచ్చిన సాంకేతికత ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, రోబోటిక్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. రాష్ట్రంలో విద్యార్థులు భవిష్యత్ సాంకేతికతపై అవగాహన పెంచుకునేలా ఇన్ఫోసస్ సమకూర్చిన ప్రత్యేక బస్సు పాఠశాలల వద్దకు వెళ్లి టెక్నాలజీపై ప్రయోగాత్మకంగా బోధిస్తుంది. ఇందులో ఆధునిక టెక్నాలజీతో కూడిన ల్యాబులను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఒక బస్సు సిద్ధమవగా, ఆ బస్సు ద్వారా మంగళగిరి నియోజకవర్గంలోని ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అవగాహన కల్పిస్తారు. ఈ నమూనా వాహనాన్ని ఉండవల్లిలోని తన నివాసంలో స్వయంగా పరిశీలించిన మంత్రి లోకేశ్ పైలట్ ప్రాజెక్టుగా ముందుగా తన సొంత నియోజకవర్గం మంగళగిరిని ఎంపిక చేశారు. డిజిటల్ ఇండియా విజన్, ఈఎస్ౕ విజన్ 2030 (ఎన్విరాన్ మెంటల్, సోషల్ అండ్ గవర్నెన్స్) లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలకు ఉచిత డిజిటల్, ఎస్టీఈఎమ్ లెర్నింగ్ అవకాశాలను అందించడం మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్ ప్రధాన లక్ష్యం. ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్-ఇన్ఫోసిస్ సహకారంతో ఏపీ మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని రాష్ట్రంలో అమలు చేస్తారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థి దశ నుంచే నైపుణ్యాలపై అవగాహన వస్తుందని, భవిష్యత్ ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయని మంత్రి లోకేశ్ అభిప్రాయపడ్డారు. ఏపీ మేకర్ ల్యాబ్ బస్సులో విద్యార్థులకు 90 నిమిషాల పాటు ఇంటరాక్టివ్ లెర్నింగ్ క్లాసు ఉంటుంది. ఇందు కోసం ఇన్ఫోసిస్ రూ.5 కోట్లను వెచ్చించి ఒక బస్సును ల్యాబ్ గా మార్చింది. దీనికి ఏటా రూ.40 లక్షలు నిర్వహణ వ్యయమవుతుంది. విద్యార్థులకు కోర్సు కంటెంట్ తోపాటు ట్రైనర్ సపోర్టు కూడా అందిస్తుంది. ఇందుకోసం ఇన్ఫోసిస్ ఒక్కో విద్యార్థిపై రూ.1500 ఖర్చు చేస్తుంది. ఈ కార్యక్రమం కింద ప్రతి మూడు నెలలకు 4800 మంది విద్యార్థులను ఎంపిక చేస్తారు. ప్రతిరోజూ 20 మంది విద్యార్థుల చొప్పున 4 బ్యాచ్ లకు శిక్షణ ఇస్తారు.

## నిజాయితీ అధికారి బుడితి రాజశేఖర్ సర్వీస్ పొడిగింపును స్వాగతిస్తున్నాం

- జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి

**గుంటూరు, మేజర్ న్యూస్ :**



ఆంధ్రప్రదేశ్‌లో 1992వ బ్యాచ్‌కి చెందిన స్పెషల్ చీఫ్ సెక్రెటరీ బుడితి రాజశేఖర్ సర్వీస్ ను మరో ఏడాది పాటు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. బుడితి రాజశేఖర్ ఆంధ్రప్రదేశ్ లో గత 32 సంవత్సరాలుగా పేదల పక్షపాతిగా, గ్రామీణ అభివృద్ధికి కృషి చేస్తూ, కోటి మంది మహిళలు స్వయం సహాయక గ్రూపులలో సంఘటితం కావటానికి, గ్రామీణ ప్రాంతాలలో విద్యుత్ సదుపాయం మెరుగు కావడానికి కృషి చేసినారని జనచైతన్య వేదిక అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. హార్వర్డ్ యూనివర్సిటీ లో ఎంబిఏ, అహ్మదబాద్ ఐఐఎం లో మేనేజ్మెంట్ సిస్టంలో డిప్లమా తో పాటు మెకానికల్ ఇంజనీరింగ్ లో గ్రాడ్యుయేషన్ చేసి 1992 నుండి నేటి వరకు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం వివిధ హోదాలలో అవినీతి రహితంగా సేవలు అందించిన బుడితి రాజశేఖర్ పదవీ కాలాన్ని మరో సంవత్సరం పెంచడం హర్షణీయమన్నారు. ప్రధానంగా వ్యవసాయ రంగంలో కౌలు దారుల గుర్తింపు, కౌలు దారులకు భద్రత కల్పించడం వ్యవసాయం చేస్తూ అతివృష్టి, అనావృష్టి, అకాలవృష్టి లాంటి విపత్తులను ఎదుర్కొంటున్న కౌలు దారులకు ప్రభుత్వ సహాయం అందే విధంగా కౌలు దారుల నూతన చట్టం రూపకల్పన జరుగుతున్న సమయంలో బుడితి రాజశేఖర్ సేవలు అవసరమని జన చైతన్య వేదిక భావిస్తుంది. నిస్వార్థంగా, నిజాయితీగా, నిబద్ధతతో, అవినీతి రహితంగా కృషి చేసే అధికారులు అతి తక్కువ మంది ఉన్న నేటి సమయంలో బుడితి రాజశేఖర్ సేవలు మరో ఏడాది కొనసాగడం ద్వారా వ్యవసాయ రంగ అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందని జనచైతన్య వేదిక భావిస్తుంది. బుడితి రాజశేఖర్ పదవీ కాలాన్ని మరో ఏడాది పెంచిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సాహసోపేత నిర్ణయం పట్ల జన చైతన్య వేదిక రాష్ట్ర కమిటీ హర్షం వ్యక్తం చేస్తుంది.

## 12 డివిజన్ ను అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న

డివిజన్ కార్పొరేటర్ షేక్ ఖాజా మొయినుద్దీన్ చిష్తి

**గుంటూరు, మేజర్ న్యూస్ :**



గుంటూరు నగరపాలక సంస్థలో 12 వ డివిజన్ లో అభివృద్ధి పనులు అంతంత మాత్రమే జరిగాయని, కోటమీ ప్రభుత్వం సహకారంతో మరింత అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు వెళ్తామని 19వ డివిజన్ కార్పొరేటర్ షేక్ కాజా మొయినుద్దీన్ చిష్టి పేర్కొన్నారు. అధికారుల నివాదారులకు గుర్తైన 12వ డివిజన్ ప్రజల తనపై నమ్మకం ఉంచి గెలిపించాలని వారందరికీ న్యాయం చేయడం కోసమే పార్టీలకతీతంగా అభివృద్ధే ధ్యేయంగా పనిచేసుకుంటే ముందుకు వెళుతున్నట్లుగా ఆయన వెల్లడించారు. అభివృద్ధి కార్యక్రమాలు పర్యవేక్షణలో భాగంగా 12వ డివిజన్ లో గల ముక్తి స్టేట్ ప్రజల సమస్యలను తెలుసుకొని యూజ్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి తక్షణం సంబంధిత అధికారులతో సంప్రదించి సమస్యను పూర్తిగా పరిస్కారం చేయడంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ సహకారంతో కొత్తగా రోడ్లు వేస్తున్నట్లు శుక్రవారం విలేకరులతో తెలిపారు. శానిటేషన్ డ్రైన్ క్లియర్ చేయడానికి పారిశుద్ధ కార్మికులతో దగ్గర ఉండి పని చేపిస్తున్నట్లు 12 వ డివిజన్ కార్పొరేటర్ షేక్ ఖాజా మొయినుద్దీన్ చిష్టి తెలిపారు.

## ఏటి అగ్రహారం విస్తరణ పనులు వేగంగా చేపట్టాలి

నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**



ఏటి అగ్రహారం విస్తరణ పనులు వేగంగా చేపట్టాలని, విస్తరణ పూర్తి అయిన ప్రాంతంలో రోడ్ నిర్మాణ పనులు ప్రారంభించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కమిషనర్ ఏటి అగ్రహారం మెయిన్ రోడ్ విస్తరణ పనులను, అంకిరెడ్డిపాలెంలో హిందూ శ్మశాన వాటిక వద్ద చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత చుట్టగుంట సెంటర్ నుండి కంకరగుంట ఆర్యుబి వరకు ఏటి అగ్రహారం మెయిన్ రోడ్ విస్తరణ పనులను పరిశీలించి, మాట్లాడుతూ ఏటి అగ్రహారం విస్తరణ పనులు వేగంగా జరిగేలా పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. కొన్ని భవనాలు అంగీకారం తెలిపినందున వాటిని, రోడ్ పక్కన డ్రైన్ ముందుకు వచ్చిన ఆక్రమణలను తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. విద్యుత్ స్తంభాలు షిఫ్ట్ చేయాలని సిపిడి సిఎల్ ఏఈ ని ఆదేశించారు. రోడ్ క్లియర్ గా ఉన్న ప్రాంతంలో నూతన రోడ్ నిర్మాణ పనులు ప్రారంభించాలని ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు. ఇప్పటికే విస్తరణ పనుల జాప్యం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పనులు వేగంగా జరిగేలా కాంట్రాక్టర్లతో సమన్వయం చేసుకోవాలని డిఈఈని ఆదేశించారు. అనంతరం అంకిరెడ్డిపాలెం హిందూ శ్మశాన వాటికలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించి, వాకింగ్ ట్రాక్ లో మరుగుదొడ్లు లేవని వాకర్స్ ఫిర్యాదు మేరకు బాస్కెట్ బాల్ కోర్ట్ దగ్గర ఉన్న మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకు రావడానికి బోర్ వెల్ ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ అధి కారులను ఆదేశించారు. పర్యటనలో సిటి ప్లానర్ రాంబాబు, ఎస్.ఈ. నాగ మల్లేశ్వరావు, ఈఈ కోటేశ్వరరావు, ఏసిపి వెంకటేశ్వరరావు, డిఈఈలు మధుసూదనరావు, సతీష్ కుమార్, శ్రీనివాసరావు, ఆర్.ఓ. రెహ్మాన్, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## గుంటూరుకి ఐకాన్‌గా శంకర్ విలాస్ ఆర్ఓబి, పివికె నాయుడు మార్కెట్ నిర్మాణాలు

### నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు మేజర్ న్యూస్:**



గుంటూరు నగరానికి ఐకాన్ సింబల్‌గా శంకర్ విలాస్ ఆర్ఓబి, పివికె నాయుడు మార్కెట్ ల నిర్మాణం జరగనున్నదని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం గుంటూరు పశ్చిమ ఎంఎల్ఏ గల్లా మాధవితో కలిసి నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో పివికె నాయుడు మార్కెట్ నిర్మాణంపై మార్కెట్ వ్యాపారుల సంఘ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో పివికె నాయుడు మార్కెట్ షుమారు 152 కోట్లతో 8 అంతస్తులుగా నిర్మాణం చేయడానికి ప్రభుత్వం అనుమతి అనంతరం టెండర్ ప్రక్రియ కూడా ముగిసింద న్నారు. అతి త్వరలో పనులు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మార్కెట్ నూతన భవనంలో గ్రౌండ్, మొదటి అంతస్తుల్లో షుమారు 307 మందికి స్టాల్స్ కేటాయించవచ్చని, వ్యాపారస్తుల సంఘ ప్రతినిధుల వినతి మేరకు ప్రస్తుతం ఉన్న 374 మందికి స్టాల్స్ కేటాయించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిఎంసి అధికారులు, వ్యాపారస్తుల సంఘ ప్రతినిధులతో మార్కెట్ నిర్మాణ పనుల పర్యవేక్షణకు కమిటిని కూడా చేస్తామని తెలిపారు. వ్యాపారస్తులు ఏ విధమైన ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, నిర్మాణ సమయంలో వారు వ్యాపారాలు చేసుకోవడానికి వీలుగా ప్రత్యామ్నాయ స్థల సేకరణ చేస్తున్నామని, వారి దృష్టిలో ఉన్న స్థలాలు కూడా తెలిపితే పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. మాట్లాడుతూ అందరికీ ఆమోదయోగ్యంగా, గుంటూరు నగరానికి మణిహారంగా పివికె నాయుడు మార్కెట్ నిర్మాణం జరుగుతుందన్నారు. ఎన్నికలకు ముందు మార్కెట్ లోని వ్యాపారులు మార్కెట్ నిర్మాణంపై తమ అభిప్రాయాలను కూడా పరిగణలోకి తీసుకొని, నిర్మాణం చేయాలని తమ దృష్టికి తెచ్చారని, అందులో భాగంగా వ్యాపారస్తుల సంఘ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రస్తుతం వ్యాపారం చేస్తున్న ప్రతి ఒక్కరికీ నూతన భవనంలో పారదర్శకంగా షాప్ కేటాయింపు జరుగు తుందన్నారు. పనులు ప్రారంభించిన 2 ఏళ్లలోపు పూర్తి చేయడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారని, నిర్మాణ కాలంలో వ్యాపారాలు చేసుకోవడానికి ప్రత్యామ్నాయ స్థల సేకరణ జరుగుతుందని తెలిపారు. అనంతరం మార్కెట్ వ్యాపారుల సంక్షేమ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లక్ష్మీ నారాయణ, శ్రీనివాస్ లు మాట్లాడుతూ మార్కెట్ నిర్మాణంకు తాము అనుకూలమేనని, గతంలో ఎన్నడూ లేని విధంగా తమతో సమావేశం ఏర్పాటు చేసి అభిప్రాయాలు, సమస్యలు తెలపడానికి అవకాశం కల్పించినందుకు సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుతం మార్కెట్ లోని 374 మంది వ్యాపారులకు నూతన నిర్మాణం చేసే భవనంలో షాప్ లు కేటాయించాలని, నిర్మాణ సమయంలో వ్యాపారాలు చేసుకోవడానికి అనువైన స్థలం జిఎంసి చూపాలని కోరారు. సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, టి.వెంకట కృష్ణయ్య, ఎస్.ఈ. నాగమల్లేశ్వరరావు, సిటి ప్లానర్ రాంబాబు, ఈఈలు సుందర్రామిరెడ్డి, కోటేశ్వరరావు, పాల్గొన్నారు.

## మహిళలకు సావిత్రిబాయి పూలే ఆదర్శం

**వినుకొండ మేజర్ న్యూస్:**



మహిళలకు ఆదర్శంగా నిలిచి విద్యతోనే ఉన్నత అభివృద్ధిని తెలిపిన మహిళగా సావిత్రి భాయి పూలే నిలిచారని ప్రముఖ న్యాయవాది టిడిపి సీనియర్ నాయకులు షేక్ సిద్దయ్య అన్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన ఆమె జయంతి వేడుకల్లో పాల్గొన్న ఆయన పూలమాలలతో నివాళులర్పించిన అనంతరం ప్రసంగించారు. హోప్ నవెంట డాక్టర్ చలపతిరావు, బుజ్జి కాలింగ్ రాజు బీసీ సంఘ నాయకులు ఉన్నారు.

# చేతివృత్తిదారులకు నైపుణ్య శిక్షణ

## నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



గుంటూరు నగర పాలక సంస్థ,మేజర్ న్యూస్ :

నగరపాలక సంస్థ పరిధిలో వివిధ రకాలైన చేతివృత్తిదారుల (సర్వీసు ప్రొవైడర్స్ నమోదు కార్యక్రమము ఫేజ్-1)ను గుర్తించి వారికి నైపుణ్య-సాంకేతిక శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని ప్లంబర్లు, కార్పెంటర్లు, ఎలక్ట్రిషియన్లు, ఏసీ, టివి, రిఫ్రిజిరేటర్, వాషింగ్ మిషన్ వంటివి మరమ్మతులు చేసేవారు, పెయింటర్, బ్యూటీషియన్ (స్త్రీ, పురుషులు) తదితరులకు తగిన నైపుణ్య, సాంకేతిక శిక్షణ, సర్టిఫికెట్ ఇవ్వడంతో పాటు జీవనోపాధి కల్పించనున్నట్లు వెల్లడించారు. శిక్షణ పూర్తిచేసుకుని హెూమ్- ట్రయాంగిల్ లో నమోదు చేసుకున్న ప్రతి సర్వీస్-ప్రొవైడర్ కు ఉచితంగా యునిఫారం, డిజిటల్ ఐడి కార్డు ఇవ్వబడుతుంది. హెూమ్-ట్రయాంగిల్ లో నమోదు చేసుకున్న ప్రతి సర్వీస్-ప్రొవైడర్ కు నెలకు కనీసం హ్యాండీమాన్ సేవలకు నెలకు రూ. 12,000/- నుండి రూ. 15,000/- వరకు, గృహెూపకరణాల మరమ్మతు సేవలకు రూ. 25,000/- నుండి రూ. 35,000/- వరకు సంపాదించవచ్చన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 4 వ తేది నుండి 7 వ తేది లోపు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ నందలి మెప్మా విభాగము (యూనియన్ బ్యాంకు, జి.యం.సి ఎక్స్టెన్షన్ ఎదురు) నందు తమ పేర్లు, వివరాలతో పాటు, ఆధార్ కార్డు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్సు కాపీలతో పాటు, విద్యార్హత, అనుభవ ధ్రువీకరణ పత్రాలు, బ్యాంకు పాస్ బుక్, రేషన్ కార్డు మరియు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు రెండు తదితర వివరాలతో నమోదు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు సిటి మిషన్ మనేజేర్స్, మెప్మా, వి. మాధవరావు(7780765984), ఎస్.వి. శివ నాగేశ్వరి (8309814869) మరియు డి. పావని (8309815289) తదితరులను సంప్రదించాలని అధికారులు సూచించారు.

# జిల్లాలో ఖాళీగా వున్న అంగన్‌వాడీ వర్కర్స్ , హెల్పర్స్ పోస్టులను భర్తీ చేయాలి - సిపియం



గుంటూరు మేజర్ న్యూస్ :

గుంటూరు జిల్లాలో ఖాళీగా వున్న అంగన్‌వాడీ వర్కర్స్ , హెల్పర్స్ పోస్టులు భర్తీ చేయాలని, ఈ లోగా వర్కర్స్ పోస్టులకు అర్హులైన హెల్పర్స్ ధరఖాస్తు చేసుకుని సంపైగా ఎదురుచూస్తున్న వారికి ప్రమోషన్ ఇవ్వాలని సిపియం జిల్లా కార్యదర్శి వై.నేతాజి ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా వై.నేతాజి మాట్లాడుతూ గుంటూరు జిల్లాలో 1485 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. అందులో దాదాపు 100 కేంద్రాలలో వర్కర్ లేదా హెల్పర్ ఏదో ఒక పోస్టు ఖాళీగా వున్న పరిస్థితి వుంది. అంగన్ వాడీ సెంటర్లలో పిల్లలు 1సం? నుండి 2.5 సం?రాల పిల్లలు మాత్రమే వెళుతున్నారు. అటువంటి సమయంలో కేంద్రంలో వర్కర్, హెల్పర్ ఇద్దరు వుంటే ఒకరు వంట, ఒకరు చదువు చెప్పే పని మరోకరు చేస్తారు. సం?రాల తరబడి ఏవరోఒకరు వుంటే వారికి వంట వండి పెట్టటానికి సరిపోతున్నది. వారి విద్య సక్రమంగా అందే పరిస్థితి లేదు. వెంటనే అధికారులు స్పందించి ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇతర అన్ని జిల్లాలో కూడా ఖాళీ పోస్టులకు భర్తీ చేయడానికి నోటిఫికేషన్ ఇచ్చారు. కాని గుంటూరు జిల్లాలో అధికారులు ప్రయత్నాలు మొదలు పెట్టలేదు. దీనివల్ల లబ్ధిదారులు, పిల్లలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అంగన్ వాడీ యూనియన్ అధ్వర్యంలో ఈ నెల 6 నుండి 10 వరకు జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. వారు చేసే ఆందోళనకు సిపియం సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని అంగన్‌వాడీ వర్కర్స్ ప్రమోషన్ ఫైల్ క్లియర్ చేయడానికి, ఖాళీ పోస్టులు భర్తీచేయాలన్నారు. అలస్యమైతే త్వరలో ఎమ్.ఎల్.సి ఎన్నికల కోడ్ వచ్చే అవకాశం ఉంది. ఈ నేపధ్యంలో పోస్టుల భర్తీ మరింత అలస్యమయ్యే అవకాశం వున్నది. కావున వెంటనే పోస్టులు భర్తీ చేయాలని కోరుతున్నాము.

# మానవత్వానికి ప్రతి రూపం సావిత్రిబాయి పూలే

## బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పారేపల్లి మహేష్



మంగళగిరి టౌన్,మేజర్ న్యూస్:

అంటరానితనం,మూఢనమ్మకాలు,అంధవిశ్వాసాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప సంఘసంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి, ముఖ్యంగా మానవత్వం మూర్తిభవించిన మహా మనీషి సావిత్రిబాయి పూలే అని ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ కొనియాడారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని, దేశవ్యాప్తంగా "జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం" గా జరుపు కుంటున్న సందర్భంగా మంగళగిరి పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పలువురు బీసీ నాయకులు పూలమాలలు వేసి,ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పారేపల్లి మాట్లాడుతూ... బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న తన భర్త మహాత్మ జ్యోతిరావు పూలే వద్ద ఓనమాలు దిద్ది,ఉన్నత విద్య నభ్యసించి,భర్త అడుగుజాడల్లో నడుస్తూ, చదువు నేర్పేందుకు కంకణం కట్టుకున్న తొలి భారతీయ ఉపాధ్యాయిని చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అన్నారు. "ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి" సాధ్యపడుతుందంటూ తన భర్తతో కలిసి,1848 జనవరి 1వ తేదీన, దేశంలోనే తొలి బాలికల పాఠశాలను స్థాపించి, తొలి ఉపాధ్యాయినిగా ఖ్యాతి గడించారన్నారు. ఆమె ఎన్నో అవమానాలను ఎదుర్కొని, అసమానతలను అధిగమించి, స్త్రీ విద్యకు,నిమ్నజాతుల విముక్తికి, సామాజిక మార్పుకు కృషి చేసిన మహిళా చైతన్య దీపిక అన్నారు. పితృ స్వామిక వ్యవస్థను,కుల వ్యవస్థను వ్యతిరేకించి ,స్త్రీల,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుబడ్డ ఆదర్శ మహిళామణి సావిత్రి బాయి పూలే అన్నారు. ప్రొఫెసర్ ఇన్ ఎస్.సి.ఈ.ఆర్.టి డా:ఉప్పాల శివలక్ష్మి మాట్లాడుతూ,అంటరానితనానికి వ్యతిరేకంగా, తమ ఇంటి పెరటిలోని బావిలో నీళ్లను దళితులు తోడుకునేలా అవకాశం కల్పించి, సమానతకు స్ఫూర్తి ప్రదాతగా సావిత్రి బాయి పూలే నిలిచారన్నారు. నిమ్న వర్గాల, ముఖ్యంగా బాలికల కోసం అనేక పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యా వ్యాప్తిని,తమ ప్రసంగాల ద్వారా సమానత్వాన్ని చాటుతూ,సావిత్రి దంపతులు అనేక ఉద్యమాలు నిర్వహించారన్నారు. వితంతు పునర్వివా హాలను ప్రోత్సహించి, అందుకు వితంతు శరణాలయాలను స్థాపించడమే గాక, ఒక బ్రాహ్మణ వితంతువుకు పుట్టిన బిడ్డ యశ్వంతును దత్తత తీసుకొని విద్యాబుద్ధులు నేర్పించి డాక్టరుగా తీర్చిదిద్ది అతనిచే ఉచిత వైద్య సేవల్ని సమాజానికి అందింపజేసిన మానవతా మూర్తి- స్త్రీ జాతికే ఆణిముత్యం సావిత్రి బాయి పూలే అన్నారు. మంగళగిరి వి.జె.జూనియర్ అండ్ డిగ్రీ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ గంజి లక్ష్మి మాట్లాడుతూ, పూణేలో ఆనాడు ప్లేగు వ్యాధి ప్రబలినప్పుడు,స్వయంగా తమ భుజాలపై రోగులను ఆసుపత్రులకు చేర్చి,వైద్య సేవలు అందేలా కృషి చేసిన సావిత్రి అదే ప్లేగు వ్యాధికి గురై 1897 మార్చి 10న మృతి చెందడం బాధాకరమన్నారు. నవ్వులూరు జిల్లా పరిషత్ హై స్కూల్ జీవశాస్త్ర ఉపాధ్యాయిని కె.సుష్మ మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే బాల్య వివాహాలకు, సతీసహగమనానికి వ్యతిరేకంగా, స్త్రీ జాతి విముక్తికి ఎంతగానో కృషి చేశారన్నారు. జిల్లా మహిళా కన్వీనర్- కార్యక్రమ సమన్వయకర్త కాగితాల స్వాతి గౌడ్ మాట్లాడుతూ, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం,ముఖ్యంగా స్త్రీ జాతి విముక్తి కోసం ఎంతగానో కృషిచేసిన సావిత్రిబాయి పూలే ఆదర్శాలను పుణికి పుచ్చుకొని,ఆమె ఆశయాల సాధన కోసం మనమంతా పునరంకితమౌదామన్నారు. డాక్టర్ ఉప్పాల శివలక్ష్మి,గంజి లక్ష్మి, కె.సుష్మ ముగ్గురు ఉపాధ్యాయినులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలు వురు బీసీ నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



మంగళగిరి టౌన్,మేజర్ న్యూస్:

మంగళగిరి -తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలో గల వివిధ రంగాల్లో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కార్పొరేషన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు వేముల దుర్గారావు, వివి జవహర్లాల్, ఎం బాలాజీ, జెవి రాఘవులు మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో మున్సిపల్ కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటిని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్న టిడిపి కూటమి ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను, వివిధ రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను అధికారంలోకి వస్తే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ఎన్నికలకు ముందు రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు సమ్మె చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో అనేక మున్సిపాలిటీలోనూ, కార్పొరేషన్లలను లోను అమలు చేయడం జరిగిందని అన్నారు. మరి ముఖ్యంగా మంగళగిరి నుండి గెలిచిన ఎమ్మెల్యే నారా లోకేష్, మంత్రిగా ఉన్నారని వెంటనే ఇక్కడ సమస్యలు ఎదుర్కొంటున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. క్లాప్ ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. చాలీసాలని వేతనాలతో పనిచేస్తున్నారని, వారికి వెంటనే వేతనాలు పెంచాలని కోరారు. ఆప్కాస్ లో చేర్చాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని అన్నారు. ఇంజనీరింగ్ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీవో ఎంఎస్ నంబర్ 36 ప్రకారం జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్పొరేషన్ విలీన గ్రామ పంచాయతీ కార్మికులకు ఈఎస్ఐ కార్డులు ఇవ్వాలన్నారు. అన్ని రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇవి సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. అనంతరం కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి వెంకటేశ్వర్లు, డి వెంకట్ రెడ్డి, ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ, యూనియన్ నాయకులు కె వెంగమ్మ, బి క్రాంతి కుమార్, బి శివకుమారి, సిహెచ్ శివపార్వతి, సిహెచ్ స్వామి, పి నాగేశ్వరరావు, బి శివ, కె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో అందరూ ఐకమత్యంతో ఉండాలి

- మద్యం సేవించి వాహనాలు నడపరాదు
- పల్లె నిద్ర కార్యక్రమం లో ఎస్.ఐ బాలకృష్ణ

**యడ్లపాడు, మేజర్ న్యూస్:**

మండల పరిధిలోని కారుచోల గ్రామంలో గురువారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా ఎడ్లపాడు పోలీస్ స్టేషన్ ఎస్ఐ వి. బాలకృష్ణ మరియు సిబ్బంది గ్రామాన్ని సందర్శించి గ్రామ ప్రజలతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్సై బాలకృష్ణ మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని మరియు సైబర్ క్రైమ్, రోడ్డు ప్రమాదాలు, మహిళలపై జరిగే నేరాలు,నేరాల నియంత్రణకు తీసుకోవలసిన చర్యలు తెలిపారు.ప్రస్తుతం సైబర్ నేరాలు మహిళలపై మరియు చిన్న పిల్లలపై నేరాలు జరుగుచున్న క్రమంలో వాటి భారిన పడకుండా ఉండేందుకు కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు.గ్రామంలో కొన్ని సందర్భాల్లో చిన్నాచితక గొడవలు జరుగుతుంటాయని వాటిని పరిష్కారం చూపే విధంగా చూడాలని తెలిపారు. దొంగతనాలు,సోషల్ మీడియాలో పెట్టుకుని పోస్టుల గురించి లోక్ అదాలత్ కేసులు గురించి, సైబర్ క్రైమ్ మొదలగు అంశాలపై గ్రామ ప్రజలకు అవగాహన నిర్వహించారు.గ్రామాల్లో అందరూ ఐకమత్యంతో ఉంటూ ఎలాంటి గొడవలు అల్లర్లకు వెళ్లకూడదని ఏదైనా అనుకోని సంఘటన జరిగినప్పుడు వెంటనే పోలీసులను ఆశ్రయించాలని తక్షణం మీకు రక్షణ కల్పిస్తారు.కావున ప్రజలందరూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, గ్రామాలలో ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరిస్తుంటే వారి వివరాలను పోలీస్ అదికారులకు తెలియచేసిన వారి యొక్క వివరాలను సమగ్రంగా తెలుసుకోవడానికి నేర నియంత్రణకు ఉపయోగపడుతుందని, ప్రజలకు తెలియజేశారు. వాహనాలు నడిపే వ్యక్తులు



ప్రభుత్వం వారు జారీచేసిన డ్రైవింగ్ లైసెన్సును కలిగి ఉండాలి. డ్రైవింగ్ లైసెన్సు మరియు హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయరాదు. అంతేకాక మీరు నడిపే వాహనం యొక్క రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్స్ఇన్సూరెన్స్ మొదలైన పత్రాలు ఉంచుకోవాలి.వీలైతే మీ గుర్తింపు కార్డులు కూడా మీ వెంట ఉంచుకోవడం మంచిది.మద్యం సేవించి వాహనాలు నడపరాదు.మద్యం మనిషి మెదడును తన అధీనంలోకి తీసుకుంటుంది. తాగినప్పుడు వాహనంపై కంట్రోల్ ఉండదు. మద్యం సేవించి వాహనం నడపటం ప్రమాదకరమే కాదు చట్టరీత్యా నేరం కూడా. మద్యం సేవించి డ్రైవ్ చేయటం వలన డ్రైవర్లు తమ ప్రాణాలను రిస్కులో పెట్టడమే కాకుండా అవతలి వాళ్ల ప్రాణాలను కూడా రిస్కులో పెట్టిన వారు అవుతారు. కాబట్టి, ఎట్టిపరిస్థితుల్లోను మద్యం సేవించి వాహనం నడపరాదు. మరియు మైనర్ లకు (చిన్న పిల్లలకు) వాహనాలు డ్రైవింగ్ చేసే అవకాశం ఇవ్వరాదు అని ఎస్సై బాలకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వ్యాయామంతోనే ఆరోగ్యం

**టీడీపీ గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని**

**మంగళగిరి,మేజర్ న్యూస్:**



నగరంలోని గౌతమ బుద్ద రోడ్డు ఈద్గా వద్ద గురువారం నూతనంగా ఏక్యూబ్ ఫిట్నెస్ సెంటర్‌ను ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా టీడీపీ గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు హాజరయ్యారు. ఫిట్నెస్ సెంటర్‌ను పోతినేని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరికి వ్యాయామం తప్పనిసరన్నారు. మారుతున్న పరిస్థితులను బట్టి అత్యాధునికమైన వ్యాయామ పరికరాలతో ఫిట్నెస్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ యూటీఎఫ్ అధ్యక్షులు కె సైదా నాయక్, వీవర్స్ కాలనీ, రత్నాల చెరువుల నగరపాలక సంస్థ హైస్కూల్స్ ప్రధానోపాధ్యాయులు ఎస్ శ్రీనివాసరావు, యు ఏడుకొండలు, ఫిట్నెస్ సెంటర్ నిర్వాహకులు ఏ స్వామి, ఎం సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# లింగ వివక్షతను దూరం చేసేది చదువు ఒక్కటే



**నూజెండ్ల, మేజర్ న్యూస్:**

మండలంలోని పెద్దవరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇద్దరు విద్యార్థినులు టీచర్లుగా ఏకపాత్రాభినయం చేస్తూ పాఠాలు చెప్పారు. వారిని మిగిలిన విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం ఘంటా నాగేశ్వరరావు సావిత్రి భాయి జీవిత విశేషాలను, పూలే దంపతులు చేసిన కృషిని విద్యార్థులకు తెలియజేశారు. లింగ వివక్షతను దూరం చేసేది చదువు ఒక్కటేనని, ఇప్పుడు ఎంత బాగా చదువుకుంటే పెద్ద వాళ్ళు అయిన తర్వాత అంతటి గొప్ప గౌరవాన్ని పొందగలరని విద్యార్థులకు తెలియజెప్పారు. మహిళా ఉపాధ్యాయినులుగా అభినయించిన విద్యార్థినులను అభినందించారు. ప్రతి విద్యార్థికి తన తల్లి మొదటి గురువు అవుతుందని, మహిళలందరూ చదువుకుంటే భారతదేశం సర్వతో ముఖాభివృద్ధి చెందుతుందని విద్యార్థులకు వివరిస్తూ బాగా చదువుకొని భవిష్యత్తులో గొప్పవారు కావాలని కోరారు.

# విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపేందుకు దోస్త్ కృషి

**దుగ్గిరాల, మేజర్ న్యూస్.**

దుగ్గిరాల జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రముఖ సైకాలజిస్ట్ షన్ సుబ్బారావు శుక్రవారం విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. తదనంతరం సుబ్బా రావు మాట్లాడుతూ విద్యార్థులలో ఆత్మ విశ్వాసం నింపి సమాజంలో శక్తివంతంగా తయారు చేయాలనే. ఆలోచనతో దోస్త్ ఆర్గనైజేషన్ ఎంతో సహాయ సహకారాలు



అందజేస్తుందన్నారు. దుగ్గిరాల పాఠశా లలో విద్యను అభ్యసించిన విద్యార్థులు ఎంతోమందిఉన్నత శిఖరాలకు అధిరోహించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సర్వీసెస్ శాఖ మేనేజర్ బి. రాధిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. బాలసుందరం, ఎస్ .శోభా దేవి, ఉపాధ్యాయులు వివి సతీష్ బాబు, టి. రవీంద్రబాబు అజయ్ కుమార్, రాంబాబు కోటేశ్వరరావు ,విజయలక్ష్మి, అనురాధ, నాగలక్ష్మి, శివ పార్వతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులకు కృషి

**ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు**

**మంగళగిరి,మేజర్ న్యూస్:**

వైద్యంలో విప్లవాత్మక మార్పుల కోసం రాష్ట్ర ప్రభుత్వం విశేషం గా కృషి చేస్తుందని ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం నగరంలోని ఇందిరానగర్ యూపీహెచ్ సీ సెంటర్ నుండి ఎయిమ్స్ డ్రోన్ సేవల పైలట్ ప్రాజెక్ట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇందిరా నగర్ యూపీ హెచ్ సీ సెంటర్ నుంచి ఎయిమ్స్ ఆసుపత్రికి గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ కోసం పాప్ స్మెర్ నమూనాలను డ్రోన్ సహాయంతో రెండు నిమిషాలలో పంపించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ... వైద్య రంగంలో ఆంధ్రప్రదేశ్ మరో మైలురాయిని అధిగమించిందని.. వైద్య రంగంలో ఇది విప్లవాత్మక మార్పులకు నాంది అన్నారు. ఎన్ డీఏ కూటమి ఆధ్వర్యంలో ఈ మధ్యనే డ్రోన్ షో అట్టహాసంగా చేశామని.. డ్రోన్ సేవలు ఫోటోలకు,ఈవెంట్లకే పరిమితం కాకుండా పాప్ సాంపిల్స్ పంపటం ద్వారా..వైద్య సేవలకు ఉపయోగించడం ఆంధ్రప్రదేశ్లో ఇదే ప్రప్రథమమని పేర్కొంటూ ఈ



పైలట్ ప్రాజెక్టు నిర్వహించిన ఎయిమ్స్ సిబ్బందిని, ఆరోగ్యశాఖ అధికారులను అభినందించారు.మంగళగిరి ఇందిరానగర్ యూపీ హెచ్ సీలో స్త్రీల కోసం ఒక గైనకాలజిస్ట్ అవసరం ఉందని సూచించగా డిఎంహెచ్వో విజయలక్ష్మి గారు పాజిటివ్ గా స్పందించారని అన్నారు. మంగళగిరిని అభివృద్ధి పథంలో ఉంచుతానని ఎన్నికల ముందు ఏదైతే హామీ ఇచ్చారో.. గెలిచిన తర్వాత మంగళగిరి ఎమ్మెల్యేగా నారా లోకేష్ ఇచ్చిన మాటను నెరవేర్చుకునే భాగంగా కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా మంగళగిరిలో 100 పడకల హాస్పిటల్ బిల్లును క్యాబినెట్లో ఆమోదింప చేశారని.. త్వరలో శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నోడల్ అధికారి డాక్టర్ విజయ లక్ష్మి, గుంటూరు డిఎంహెచ్ ఓ డాక్టర్ కే విజయలక్ష్మి, ఎయిమ్స్ హెచ్ ఓ డీ డాక్టర్ రాజీవ్, డాక్టర్ నవ్య కృష్ణ, డాక్టర్ ధృభజ్యోతి, డాక్టర్ దేబ్‌నాథ్, డాక్టర్ అరుంధతి, డాక్టర్ కె. రాజేశ్వరి,జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బేతపూడి విజయ్ శేఖర్, జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కోమలి, ఎంటీఎంసీ అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతీరావు, మంగళగిరి మండల అధ్యక్షులు వాసా శ్రీనివాసరావు, తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరావు, దుగ్గిరాల మండల అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు, తాడేపల్లి పట్టణ సీనియర్ నాయకులు అంబటి తిరుపతిరావు, ఎంటీఎంసీ మైనార్టీ సెల్ కోఆర్డినేటర్ షేక్ సుభాని, పార్టీ సీనియర్ నాయకులు దాసరి శివ నాగేంద్రం, చిట్టెం అవినాష్, సాయి కృష్ణ, ఎంటీఎంసీ కార్యదర్శులు తిరుమలశెట్టి మురళీకృష్ణ, బళ్ళ ఉమామహేశ్వరరావు, నాయకులు జొన్న రాజేష్ , తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కార్యకర్తల సమీక్ష సమావేశం

**తెనాలి, మేజర్ న్యూస్**

పట్టణంలోని చినరావూరులో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఈడుపుగంటి అన్నపూర్ణ, జిల్లా మలేరియా అధికారి తలాటం మురళీకృష్ణ సుబ్బరాయణం పరిశీలించారు. అనంతరం నందుల పేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెనాలి పట్టణంలో పనిచేయుచున్న ఆరోగ్య కేంద్రాల ఆరోగ్య కార్యకర్తలకు వార్డు హెల్త్ సెక్రటరీలు, ల్యాబ్ టెక్నీషియన్లతో సమీక్ష సామావేశం నిర్వహించారు. సమావేశంలో ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఈరుగుల అన్నపూర్ణ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు మాతా శిశు సంరక్షణ కార్యక్రమాలు ఎన్ సి డి సి డి గురించి వివరించారు. ఏదైనా వైద్య సహాయం కొరకు తెనాలి పట్టణంలో ఉన్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో లేదా జిల్లా హాస్పిటల్ లో గాని ఉచితంగా వైద్య సహాయం పొందవచ్చునని తెలిపారు. జిల్లా మలేరియా అధికారి తలాటం మురళీకృష్ణ సుబ్బరాయణం మాట్లాడుతూ నీటి నిల్వలు లేకుండా చూసు కొనట ద్వారా దోమలు అభివృద్ధి కాకుండా ఉంటాయని తద్వారా దామల ద్వారా వ్యాపించే వ్యాధులు మలేరియా డెంగు చికెన్ గునియా బోధకాలు మెదడువాపు వ్యాధి వంటి లక్షణాలు ప్రబలకుండా ఉంటాయని తెలియజేశారు ప్రజలకు దోమ తెరల యొక్క ప్రాముఖ్యతను వివరించాలని కోరారు 2027 నాటికి మలేరియా కేసులు జీరో గా ఉండాలని 2030 నాటికి మలేరియా రహిత భారతదేశం రూపొందాలని లక్ష్యంగా రూపొందించుకున్నామని తెలిపారు అనంతరం ఆరోగ్య కార్యకర్తలకు ల్యాబ్ టెక్నీషియన్లకు 2025 సంవత్సరానికి మలేరియా రికార్డ్స్ ను అందజేశారు ఈ కార్యక్రమంలో తెనాలి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ దేవరపల్లి సుభాష్ రమాదేవి గారు డాక్టర్ కిషోర్ డాక్టర్ మౌనిక కుమార్ డాక్టర్ మహితడాక్టర్ హన్నుక్ డాక్టర్ హరిణి సహాయ మలేరియా అధికారులు ధరావత్ రాజు నాయక్ చిరసాని ప్రభాకర్ రెడ్డి , సీనియర్ హెల్త్ ఇన్స్పెక్టర్ రవికుమార్, సబ్ యూనిట్ అధికారులు శ్రీకంఠ ఉమాకాంత్ శ్రీవంగల పున్నారెడ్డి, శివగణేష్, ఆరోగ్య విస్తరణాధికారి అందె బాల చంద్రమౌళి, ఆరోగ్య పర్యవేక్షకులు దాసరి మల్లేశ్వర రావు, బండారు మల్లేశ్వర రావు, దీపాల శ్రీనివాసరావు రత్నాకర్ నాదెండ్ల లక్ష్మి, పుష్పలత విజయ్ కుమారి ల్యాబ్ టెక్నీషియన్లు గంగారెడ్డి కమలాకర్ గుప్త సుధీర్ శివకృష్ణ ధనలక్ష్మి, ఆరోగ్య కార్యకర్తలు వార్డ్ హెల్త్ సెక్రటరీస్ తదితరులు పాల్గొన్నారు

## కిశోరి వికాసం పై మండల స్థాయి శిక్షణ కార్యక్రమం

**దుగ్గిరాల,మేజర్ న్యూస్**



దుగ్గిరాల మండల పరిషత్ కార్యాలయం నందు శుక్రవారం కిషోర్. వికాసంపై మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా కే.సరిత ఎంపీడీవో ఏ. శ్రీనివాసరావు, ఎంపీపీ షేక్ జబీన్ హాజరు కాగా ముందుగా జ్యోతి ప్రజ్వలన జరిపి ప్రార్థన గీతంతో ప్రారంభించారు. విద్యార్థులకు లింగ వివక్షత ,సంపూర్ణ ఆహారం ,ఆరోగ్యం, నాణ్యమైన విద్య ,వ్యక్తిగత రుతుస్రావ పరిశుభ్రత, లైంగిక వేధింపుల నుండి రక్షణ ,బాల్య వివాహములు అరికట్టు.ట మానవ అక్రమ రవాణా, ఆత్మ రక్షణ, నైపుణ్యం ,ఉపాధి తదితర పలు అంశాలపై శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ. షేక్ జబీ న్, మండల పార్టీ అధ్యక్షురాలు కే. సంనేని శ్రీ అనిత ,ఎంపీడీవో ఏ శ్రీనివాసరావు దుగ్గిరాల పంచాయతీ కార్యదర్శి కె వివేకానంద , అంగన్వాడి సూపర్వైజర్లు ఎన్ భవాని , ఎం వాణి ఈవోపీఆర్డి జవహర్లాల్ నెహ్రూ ఏపీఎం సురేష్, సుబ్బారావు కృష్ణకుమారి పంచాయతీ కార్యదర్శిలు అంగన్వాడి కార్యకర్తలు ఏఎన్ఎం లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

**దుగ్గిరాల, మేజర్ న్యూస్**



దుగ్గిరాల బాలుర బాలికల జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం. నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. రాష్ట్ర మంత్రివర్యులు నియోజకవర్గం శాసన సభ్యులు నారాలోకేష్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ నాయ కులు విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు . పాఠశాల ప్రధానోపాధ్యా యుల సమక్షంలో 1600. పుస్తకాలు ఎనిమిది వందల మంది విద్యార్థులకు పంపిణీ చేశారు ముందుగా భారతీయ మహిళ ఉపాధ్యాయులు రచయిత్రి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు గూడూరు వెంకటరావు , పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్, కాకా బాబు ,ప్రవాస భారతీయులు జంపాల సుబ్బారావు, గద్దె వాసు ,నాయుడు బాబురావు, ఎద్దు. ప్రసాద్ ,చిరంజీవి జంపాల తిరుమలరావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ శోభా దేవి ,జి ,బాలసుందరం ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తరతరాల చీకటిని తరిమి అఖండ అక్షర జ్యోతిగా వెలిగిన జగజ్జెత సావిత్రిబాయి పూలే

గుంటూరు మేజర్ న్యూస్ : తరతరాల చీకటిని తరిమి వెలుతురై ఉదయించిన అఖండ అక్షర జ్యోతి, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని సావిత్రి బాయి పూలే పుస్తక రచయిత, ప్రముఖ హైకోర్టు అడ్వకేట్ బి ఎం లీలా కుమారి పేర్కొన్నారు. మానవతా సంస్థ గుంటూరు ఆధ్వర్యంలో క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలను జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, చౌత్ర సెంటర్ గుంటూరు నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు ప్రధాన వక్త, సావిత్రి బాయి పూలే పుస్తక రచయిత, ప్రముఖ హైకోర్టు అడ్వకేట్ బి ఎం లీలా కుమారి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే చదువులకే అమ్మ అని, మహిళా విద్య ప్రాధాన్యతను గుర్తించి తన భర్త సహకారంతో తాను చదువు నేర్చుకోవడమే కాకుండా సమాజంలో ఉన్న బాలికలకు, మహిళకు విద్య వ్యాప్తి కొరకు విశేషంగా కృషి చేశారని కొనియాడారు. సమాజంలో ఉన్న రుగ్మతులను ఎదుర్కొని పోరాడి వాటిని 10 మంది చేత ఆచరించేటట్లుగా చేసిన గొప్ప విప్లవకారిని అని ప్రశంసించారు. 180 సంవత్సరాల పూర్వమే అనాధ ఆశ్రమంలను స్థాపించి తల్లిదండ్రులు లేని పిల్లలను ఆదరించిన గొప్ప మానవతావాది అని కొనియాడారు. వారి ఆదర్శాలను




ఆచరిస్తూ మహిళల్లో విద్యావ్యాప్తికి కృషి చేస్తున్న మానవతా సంస్థ సేవలను కొనియాడారు. ఆడపిల్లలలో మరీ ముఖ్యంగా ముస్లిం పిల్లలలో విద్యా వ్యాప్తికి గవర్నమెంట్ ప్రత్యేకమైన కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, ఆర్ వి ఆర్ ఎం జె సి ఇంజనీరింగ్ కాలేజీ, గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీ, గవర్నమెంట్ ఉమెన్స్ డిగ్రీ కాలేజీ, గవర్నమెంట్ ఉమెన్స్ జూనియర్ కాలేజీ, ప్రభుత్వ,మండల, మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్ అధ్యాపకులు, ప్రభుత్వం మున్సిపల్, జడ్పీ హైస్కూల్ టీచర్స్, అంగన్వాడీ టీచర్స్ స్థానిక ప్రభుత్వ బాలికల పాఠశాల మహిళా అధ్యాపకులను 30 మంది ని ఘనంగా దుశ్యాలువాతో, జ్ఞాపికతో సన్మానించారు. సావిత్రిబాయి పూలే మహిళల విద్యావ్యాప్తికి చేసిన కృషి మీద వక్తృత్వ పోటీ వ్యాసరచన పోటీ నిర్వహించి విద్యార్థులకు నగదు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మానవతా సెక్రెటరీ కె సతీష్, జాయింట్ కార్యదర్శి చావా లక్ష్మి, డైరెక్టర్స్ శివాజీ, మిత్రా, పి సుధాకర్, కే రాధాకృష్ణ, జి లక్ష్మీనారాయణ తదితర మానవతా సభ్యులు, ప్రముఖ బీసీ నాయకులు చిరుతనగండ్ల వాసు, జయసుధ, స్థానిక ప్రధానోపాధ్యాయులు కాసిం, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు టీపి పదార్థములు పంచిపెట్టారు.

## న్యాయవాదిపై దాడికి నిరసనగా కొనసాగుతున్న నిరసనలు

**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్:**



పిడుగురాళ్ల జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు బార్ అసోసియేషన్ ఆఫ్ పిడుగురాళ్ల ఆధ్వర్యంలో ఇటీవలి పొన్నూరుకు చెందిన న్యాయవాది బేతల ప్రకాశరావు పై పోలీస్ వారు అమానుషంగా ప్రవర్తించి దాడి చేసిన ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా పిడుగురాళ్ల బార్ అసిసియేషన్ అధ్యక్షులు కమదన కుమారస్వామి మాట్లాడుతూ న్యాయవాదులపై దాడులు చేయడం హేయమైన చర్య అని అలాంటి పోలీసు వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి, డిప్యూటీ సిఎం, హోం మినిస్టర్ లను కోరారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఉడత కోటేశ్వరరావు, కభంపాటి కోటేశ్వరరావు, రామిరెడ్డి, కావూరి జలారావు, బత్తుల దాసు, యతిరాజు లక్ష్మి, కోపూరి వెంకటేశ్వర్లు, లోకేశ్వరీ, వెలిశల రామకృష్ణ, బెల్లంకొండ అచ్చారావు, మదాసు వెంకటేశ్వరరావు, ప్రశాంత్ నాయక్, ఎస్వీ కోటేశ్వరరావు, సాగర్, ఆయాజ్ అహమద్, నవ్య, పల్లవి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్‌ను ఆవిష్కరించిన శాసనసభ్యులు కన్నా



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కాలమాని( క్యాలెండరు) ను శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ గారి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలకు సచివాలయ సిబ్బంది చిత్తశుద్ధితో సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పల్నాడు జిల్లా అధ్యక్షులు పరిమి రాంబాబు, జిల్లా యూనియన్ నాయకులు కె ఆంజనేయులు, డి.నాగబాబు, రాచకొండ ఆదిలక్ష్మి, పవన్ కుమార్, సిహెచ్ మీనాక్షి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులు ధర్నా

**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్:**




మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పిడుగురాళ్ల పట్నంలో శుక్రవారం రోజు మున్సిపల్ కార్యాలయం వద్ద రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సి.ఐ.టి.యు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు .అనంతరం మున్సిపల్ ఎఈ రఘురావు కి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సి.ఐ.టి.యు మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో సమ్మె సందర్భంగా ఇంజనీరింగ్ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ఇంజనీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ. 26,000లు ఇవ్వాలని, 11వ పిఆర్సి ప్రకారం వేతనాలు అమలు చేయాలని, పండగ సెలవులు, క్యాజువల్ లీవులు అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను ఎలాంటి నిబంధన లేకుండా ఇంజనీరింగ్ కార్మికుల కు అమలు చేయాలని, యూనిఫామ్ సబ్బు లు, నూనెలు ఇవ్వాలని ,ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కార్మికులు షేక్ సుభాని , గద్దె శ్రీనివాసరావు, విజయ్, కోపూరి రమేష్ ,గాలి పవన్, కాంద్రగుంట రాజు, ఎన్ సురేష్ , ఎస్ కె మాబు సుభాని, పి వెంకయ్య ,లక్ష్మి ,రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# చేతివృత్తిదారులకు నైపుణ్య శిక్షణ

## కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్**

నగరపాలక సంస్థ పరిధిలో వివిధ రకాలైన చేతివృత్తిదారుల (సర్వీసు ప్రొవైడర్స్ నమోదు కార్యక్రమము ఫేజ్-1)ను గుర్తించి వారికి నైపుణ్య-సాంకేతిక శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని ప్లంబర్లు, కార్పెంటర్లు, ఎలక్ట్రిషియన్లు, ఏసీ, టివి, రిఫ్రిజిరేటర్, వాషింగ్ మిషన్ వంటివి మరమ్మతులు చేసేవారు, పెయింటర్, బ్యూటీషియన్ (స్త్రీ, పురుషులు) తదితరులకు తగిన నైపుణ్య, సాంకేతిక శిక్షణ, సర్టిఫికెట్ ఇవ్వడంతో పాటు జీవనోపాధి కల్పించనున్నట్లు వెల్లడించారు. శిక్షణ పూర్తిచేసుకుని హెూమ్- ట్రయాంగిల్ లో నమోదు చేసుకున్న ప్రతి సర్వీస్-ప్రొవైడర్ కు ఉచితంగా యునిఫారం, డిజిటల్ ఐడి కార్డు ఇవ్వబడుతుంది. హెూమ్-ట్రయాంగిల్ లో నమోదు చేసుకున్న ప్రతి సర్వీస్-ప్రొవైడర్ కు నెలకు కనీసం హ్యాండీమాన్ సేవలకు నెలకు రూ. 12,000/- నుండి రూ. 15,000/- వరకు, గృహెూపకరణాల మరమ్మతు సేవలకు రూ. 25,000/- నుండి రూ. 35,000/- వరకు సంపాదించవచ్చున్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 4 వ తేది నుండి 7 వ తేది లోపు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ నందలి మెప్మా విభాగము (యూనియన్ బ్యాంకు, జి.యం.సి ఎక్స్టెన్షన్ ఎదురు) నందు తమ పేర్లు, వివరాలతో పాటు, ఆధార్ కార్డు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్సు కాపీలతో పాటు, విద్యార్హత, అనుభవ ధ్రువీకరణ పత్రాలు, బ్యాంకు పాస్ బుక్, రేషన్ కార్డు, పాస్ పోర్ట్ సైజు ఫోటోలు రెండు తదితర వివరాలతో నమోదు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు సిటి మిషన్ మనేజేర్స్, మెప్మా, వి. మాధవరావు(7780765984), ఎస్.వి. శివ నాగేశ్వరి (8309814869) మరియు డి. పావని (8309815289) తదితరులను సంప్రదించాలని అధికారులు సూచించారు.

# జాతీయస్థాయి క్రికెట్ చాంపియన్‌షిప్ విజేత విజ్ఞాన్స్ వర్సిటీ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ విద్యార్థుల ఆధ్వర్యంలో 18వ ఎడిషన్ మహెూత్సవ్%-%2కే25లో భాగంగా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి క్రికెట్ చాంపియన్‌షిప్ విజేతగా విజ్ఞాన్స్ యూనివర్సిటీ నిలిచింది. వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ గ్రౌండ్‌లో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో నరసరావుపట ఇంజినీరింగ్ కళాశాలపై విజ్ఞాన్స్ యూనివర్సిటీ జట్టు 25 పరుగుల తేడాతో గెలిచి చాంఫియన్స్‌గా నిలిచారు. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన విజ్ఞాన్స్ యూనివర్సిటీ జట్టు నిర్ణీత 14 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 99 పరుగులు చేసింది. జట్టులో కెప్టెన్ తరుణ్ మల్ల 3 ఫోర్లతో 31 పరుగులు, అఫ్రీద్ ఖాన్ 2 ఫోర్లు, 1 సిక్స్‌తో 22 పరుగులు, అభిషేక్ 18 పరుగులు, మాటిన్ 14 పరుగులు చేశారు. నరసరావుపేట కాలేజీ బౌలర్ మనోహర్‌కు 3 వికెట్లు లభించాయి. అనంతరం 100 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన నరసరావుపేట ఇంజినీరింగ్ కాలేజీ జట్టు నిర్ణీత 14 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 74 పరుగులు మాత్రమే చేసి 25 పరుగుల తేడాతో ఓటమి చెందింది. నరసరావుపేట ఇంజినీరింగ్ కాలేజ్ బ్యాట్స్‌మెన్‌లలో కెప్టెన్ అమర్ట్ప 15, జయంత్ 14, షారుఖ్ ఖాన్ 12, జశ్వంత్ 12 పరుగులు చేశారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ బౌలర్లలో కెప్టెన్ తరుణ్ మల్లా, హర్షా చౌదరి, శుభం కుమార్, ఆకాష్, అభిషేక్‌లు చెరో వికెట్ సాధించి విజయంలో కీలకపాత్ర పోషించారు. మూడో స్థానంకు జరిగిన పోటీలో బాపట్ల ఇంజినీరింగ్ కాలేజీపై ఎన్ఆర్ఐ ఇంజినీరింగ్ కాలేజి 16 పరుగుల తేడాతో గెలుపొందింది. 18వ ఎడిషన్ మహెూత్సవ్-2కే25లో భాగంగా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి క్రికెట్ చాంపియన్‌షిప్‌లో విజేతలుగా నిలిచిన జట్లకు ప్రశంసా పత్రాలు, మెడల్స్‌తో పాటు విన్నర్‌కు రూ. 50,000, రన్నర్‌కు రూ. 30,000, మూడో స్థానంకు రూ. 20,000, నాలుగో స్థానంకు రూ. 10,000 నగదు బహుమతులను అందజేస్తారు. క్రికెట్ చాంపియన్‌షిప్‌లో భాగంగా మ్యాన్ ఆఫ్ ద సిరీస్, బెస్ట్ బ్యాట్స్‌మెన్ - సీహెచ్ అఫ్రీద్, బెస్ట్ బౌలర్ - జీ.దీపక్, మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ %-% మల్ల తరుణ్ నిలిచారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, ఫిజికల్ డిపార్ట్‌మెంట్ డైరక్టర్, కోచ్‌లు, మెంటర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా చదువుల తల్లి సావిత్రి బాయ్ పూలే 194వ జయంతి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



సావిత్రి బాయ్ పూలే 194 వ జయంతి సందర్భంగా గుంటూరు చుట్టుగుంట లోని బీసీ రాష్ట్ర యువజన కార్యాలయం లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతికుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం జరిగింది. సావిత్రి బాయ్ పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అరిపించారు. ఈ సందర్భంగా క్రాంతి కుమార్ మాట్లాడుతూ....సామాజిక దార్శనికుడుగా, గొప్ప సామాజిక తత్వవేత్త అయినా మహాత్మా జ్యోతిబా రావు పూలే భార్య సావిత్రీబాయి పూలే..సావిత్రి బాయ్ పూలే భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, ఆధునిక స్త్రీవాది, సంఘ సంస్కర్త. విద్య మరియు అక్షరాస్యత రంగంలో మహిళల అభ్యున్నతి కోసం మహిళా విద్యను ముందుకు తీసుకెళ్లే విప్లవ జ్వాల ఆమెది. ఆమె తన భర్తతో కలిసి మహిళలకు విద్యను అందించాలనే పోరాటంలో సహచరులు.సావిత్రిబాయి పూలే గారు సమాజంలో అసమానతలపై, మహిళా హక్కుల కోసం ఆమె ఎంతో కృషి చేసింది.. క్రాంతివీర్ సావిత్రీబాయి పూలే అగ్నికి ఆజ్యం పోసినందున ఆమె జయంతి ఈ తరంలో చదువుతున్న మహిళలందరికీ ముఖ్యమైన రోజు.అణగారిన వర్గాలకు మరియు స్త్రీలు సమాజంలోని మిగిలిన వారితో సమానంగా నిలబడటానికి విద్య మాత్రమే మాధ్యమం అని వారిద్దరూ విశ్వసించారు.ఆమె బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రచారానికి నాయకత్వం వహించింది , వితంతు పునర్వివాహానికి కూడా మద్దతు ఇచ్చింది. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి సావిత్రి బాయ్ పూలే అని తెలియజేసారు..ఈ కార్యక్రమం లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కొల్లూరి హనుమంత రావు గారు, రాష్ట్ర ఆర్గనైసింగ్ సెక్రటరీ కోలా అశోక్ గారు, మైనారిటీ నాయకులు నాగుల్ మీరా గారు, బీసీ జిల్లా యువ నాయకులు నక్కల నాగరాజు గారు తదితరులు పాల్గొన్ని నివాళులు అరిపించారు.


18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.
ఫ్రం... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777



నేటి దినపత్రిక సూర్య పాత్రికేయ బృందం
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
అక్షరాలను ఆయుధాలుగా మలుస్తూ, నిర్భయంగా, నిర్భీతిగా సమాజంలో జరిగే అవినీతి, అక్రమాలను వెలికితీస్తూ పాదర్శకంగా వార్తలు రాస్తున్న "నేటి దినపత్రిక సూర్య" ఉమ్మడి గుంటూరు జిల్లాలో పనిచేస్తున్న మా ఆర్సీ ఇన్‌చార్జిలు, మండల రిపోర్టర్ల వివరాలు ఈ క్రింద ఇస్తున్నాము.

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

జి.శ్రీనివాసరావు
గుంటూరు జిల్లా ఇన్‌చార్జి
సెల్ : 9959426987

ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.)
స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా.
సెల్ : 8897455466

జి.హిరన్మాయి(కన్నల్)
నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి
జిల్లా క్రైమ్ రిపోర్టర్

శేషగిరి రాజు
మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి
సెల్ : 8341408201

వై.ఏసుబాబు
గురజాల ఆర్సీ ఇన్‌చార్జి
సెల్ : 9701250872

బి.పూర్ణచంద్రరావు
సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి
సెల్ : 9866246951

చెవుల రంగారావు
మెడికల్ రిపోర్టర్, గుంటూరు
సెల్ : 9490544635

యం.కృష్ణ
మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి
సెల్ : 9393309149

వి.రవికుమార్
తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి
సెల్ : 99083 38200

డి. చైతన్య
వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి
సెల్ : 9381968453

వి.లూథర్
నరసరావుపేట రిపోర్టర్
సెల్ : 7799382078

జి.ఏలియా
ముప్పాళ్ళ రిపోర్టర్
సెల్ : 9392231959

బి.సాంబశివరావు
రాజుపాలెం రిపోర్టర్
సెల్ : 9949382676

రమేష్
దుగ్గిరాల రిపోర్టర్
సెల్ : 9866782780

ఎస్.వెంకటేశ్వర్లు
పెదకాకాని రిపోర్టర్
సెల్ : 9948175840

కె.నాగరాజు
రిపోర్టర్, గుంటూరు
సెల్ : 7799881000

డి.రమేష్
ఈపూరు రిపోర్టర్
సెల్ : 9110734898

పి.లక్ష్మీనారాయణ
నూజెండ్ల రిపోర్టర్
సెల్ : 9666474953

ఎస్.కె. రవూఫ్
శావల్యాపురం రిపోర్టర్
సెల్ : 7989434737

వి.వెంకట్‌రెడ్డి
బొల్లాపల్లి రిపోర్టర్
సెల్ : 8019199991

బి.గురవయ్య
వినుకొండ క్రైం రిపోర్టర్
సెల్ : 9908340426

వి.లక్ష్మీనారాయణ
రెంటచింతల రిపోర్టర్
సెల్ : 8500079075

పి.వెంకటేశ్వర్లు
దుర్గి రిపోర్టర్
సెల్ : 8185815858

టి.శ్రీకాంత్
వెల్దుర్తి రిపోర్టర్
సెల్ : 9912818723

పి.మణికంఠ
మాచర్లటౌన్ రిపోర్టర్
సెల్ : 7013169885

ఎస్.డి.మహబూబ్
మాచర్ల క్రైం రిపోర్టర్
సెల్ : 9989124898

పి.అమర్
దాచేపల్లి రిపోర్టర్
సెల్ : 9985646999

ఎం.కోటేశ్వరరావు
మాచవరం రిపోర్టర్
సెల్ : 6303775169

డి.మల్లికార్జునరావు
యడ్లపాడు రిపోర్టర్
సెల్ : 8309237441

రమేష్
క్రోసూరు రిపోర్టర్
సెల్ : 9493148828

రాజ్‌కుమార్
పిడుగురాళ్ళటౌన్ రిపోర్టర్
సెల్ : 9160218268

షేక్ నాగూర్
నకరికల్లు రిపోర్టర్
సెల్ : 98489 26300

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం దాతలు ముందుకు రావడం అభినందనీయం

### రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డికె. సుబ్బారెడ్డి



**పెదకాకాని మేజర్ న్యూస్ :**

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం దాతలు ముందుకు రావాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి కె.సుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన పెదకాకాని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ, తరగతి విద్యార్థులకు టి. శివరామకృష్ణ ఆర్థిక సహాయ, సహకారాలతో రాష్ట్రోపాధ్యాయ సంఘం రూపొందించిన ఎస్ ఎస్ సి పరిజ్ఞాన పుస్తకాలను 10వ, తరగతి విద్యార్థులకు పెదకాకాని గ్రామ వైస్ సర్పంచ్, టిడిపి మండల అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ, గ్రామ టిడిపి ఉపాధ్యక్షులు కె. మల్లికార్జున రావు, ప్రధానోపాధ్యాయిని జి. శాంతి చేతులు మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కూడా దాతల స్ఫూర్తితో బంగారు భవిష్యత్తు కోసం కృషి చేయాలని అన్నారు.కార్యక్రమంలో మండల గౌరవాధ్యక్షులు యం. దేవపాల్, తెలుగు ఉపాధ్యాయులు వై. గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## మోటివేషన్ అండ్ కెరియర్ ప్లానింగ్ పైన అవగాహన కార్యక్రమం



**ఏ ఎన్ యు/ పెదకాకాని మేజర్ న్యూస్:-**

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఎంబీఏ ట్రావెల్ అండ్ టూరిజం మేనేజ్మెంట్ విద్యార్థినీ విద్యార్థులకు టూరిజం పై మోటివేషన్ అండ్ కెరియర్ ప్లానింగ్ పట్ల అవగాహన జరిగింది. డిపార్ట్మెంట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటల్ మేనేజ్మెంట్ ఫౌండర్ హెడ్, రిటైర్డ్ ప్రొఫెసర్ వి.వి.ఎల్.నరసింహారావు సందర్శించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యాటక ఆతిధ్య రంగాలలో అనేక ఉపాధి అవకాశాలు ఉన్నాయని, క్రమశిక్షణతో పాటు కమ్యూనికేషన్, టెక్నాలజీ పరంగా మంచి స్కిల్స్ నేర్చుకోవాలని తెలియజేశారు. టూరిజం రంగం అంతా స్కిల్స్ పై ఆధారపడి ఉందని తగిన స్కిల్స్ మీరు మీ స్టడీస్ లో నేర్చుకోవాలని, శిక్షణ పొందాలని తద్వారా మాత్రమే మీరు మంచి ఉద్యోగాలు అందిపుచ్చుకోవాలని సూచించారు. కమ్యూనికేషన్స్ స్కిల్స్ టికెట్ బుకింగ్ స్కిల్స్ కంప్యూటర్ స్కిల్స్, గైడింగ్ అండ్ టూర్ మేనేజింగ్ స్కిల్స్ తదితరాలు అభ్యసించాలన్నారు.టూరిజం అండ్ హాస్పిటలిటి విభాగాధిపతి ప్రొఫెసర్. పి. పూర్ణ చంద్రరావు మాట్లాడుతూ ప్రొఫెసర్ వి.వి.ఎల్.నరసింహారావు టూరిజం అండ్ హాస్పిటలిటీ మేనేజ్మెంట్ విభాగం ఫౌండర్ గా ఎనలేని సేవలు అందించారని, అలాగే ఈ విభాగం అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు.ఈ సందర్భంగా నరసింహారావుకు చిరు సత్కారం జరిగింది. డిపార్ట్మెంట్ ఫాకల్టీ రచించిన టూరిజం మార్కెటింగ్, టూరిజం అండ్ హాస్పిటల్ మేనేజ్మెంట్ ఎడ్యుకేషన్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ అను రెండు పుస్తకాలను బహుకరించడం జరిగింది. డిపార్ట్మెంట్ అభివృద్ధికి మరింతగా కృషి చేయాలని ఫ్యాకల్టీ మెంబెర్స్ కి, స్కాలర్స్ కి సూచించారు.. కార్యక్రమంలో డిపార్ట్మెంట్ ఫ్యాకల్టీ మెంబర్స్, సీనియర్ ఫ్యాకల్టీ రహమాన్, డాక్టర్ జ్యోతి, డాక్టర్ గీత సోనీ, డాక్టర్ రాజేష్, డాక్టర్ రాజీవ్, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే 194వ జయంతి



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :**

పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయం నందు గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు బీసీ సంఘం నాయకుడు వల్లపు రామకృష్ణ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే 194వ జయంతిని పురస్కరించుకొని నాయకులు ఆమె చిత్రపటానికి పూలు మాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ నాయకుడు వల్లపు రామకృష్ణ మాట్లాడుతూ..మహిళల విద్య కోసం సావిత్రిబాయి పూలే చేసిన సేవలు మరువలేనివి అన్నారు. భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలైన సావిత్రిబాయి పూలే మహిళా, బాలికల విద్య కోసం ఎంతో కృషి చేశారన్నారు. దేశంలోనే మొట్టమొదటి బాలిక పాఠశాలను ఆమె నెలకొల్పరన్నారు. విద్యతోనే మహిళలకు గౌరవం లభిస్తుందని నమ్మిన వ్యక్తి సావిత్రిబాయి పూలే అని అన్నారు.మహిళల విద్య కోసం సావిత్రిబాయి పూలే చేసిన సేవలను గుర్తిస్తూ.. ఆమె జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. సామాజిక సంస్కర్తగా, రచయితగా స్త్రీల హక్కుల కోసం,తన భర్త జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడుస్తూ సామాజిక సేవలో కొనసాగారని తెలిపారు. సావిత్రిబాయి పూలే పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆచరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు పాండురంగ శ్రీను, రూరల్ అధ్యక్షుడు గండికోట వెంకటేశ్వరరావు, నడికుడి వెంకటేశ్వర్లు, బిజిలి వెంకట్రావు, జనసేన బీసీ నాయకుడు కాసిం సైదా, సలీం, జాజం రంగారావు, కిరీటం, ఓర్సు శ్రీనివాసరావు,సురేంద్ర, తిరుమలగిరి, కిరణ్, నవీన్, శ్రీనివాస్ గౌడ్ గని, తదితరులు పాల్గొన్నారు.

## రెండురోజుల జాతీయ సదస్సు బ్రోచర్ ఆవిష్కరణ



**ఏ ఎన్ యు/ పెదకాకాని, మేజర్ న్యూస్ :-**

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని మహాత్మా జ్యోతిరావు పూలే అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో రెండు రోజుల జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు సదస్సు డైరెక్టర్ ఆచార్య యం.త్రిమూర్తి రావు తెలిపారు. జాతీయ సదస్సు బ్రోచర్ ను శుక్రవారం వీసీ ఆచార్య కె. గంగాధర రావు ఆవిష్కరించారు. భారతదేశంలో మహిళల విద్య, సాధికారత పెంపునకు మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే సహకారం అనే అంశంపై జనవరి 30- 31 తేదీలలో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. యూజీసీ, యూనివర్సిటీల సౌజన్యంతో జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు త్రిమూర్తిరావు చెప్పారు. ఈ సదస్సుకు వివిధ అధ్యాపకులను పరిశోధకులను నిష్ణాతులను మేధావులను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సదస్సుకు అధ్యాపకులు, పరిశోధకులు తమ పరిశోధనా పత్రాలను జనవరి 24 వ,తేదీలోపు సమర్పించాలని తెలిపారు. కార్యక్రమంలో రెక్టార్. ఆచార్య కె. రత్నషీలామణి, రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం, ఓ ఎస్ డి ఆచార్య ఆర్ వి ఎస్ ఎస్ ఎన్ రవికుమార్, ఆచార్య వై. అశోక్ కుమార్, ఆచార్య కె. ధనలక్ష్మి, పూలే సెంటర్ ప్రోగ్రామర్ బి. కోటి యాదవ్ అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్స్ టి. గంగాధర్, వి. నాగేశ్వరరావు, అద్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఓబన్న పోరాట స్ఫూర్తితో ముందుకు వెళ్లాలి.. ప్రభుత్వ చీఫ్ విప్ జీవి



**వినుకొండ మేజర్ న్యూస్:-**

స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓవన్న స్ఫూర్తితో వడ్డెర సామాజిక వర్గం ప్రజలు ముందుకు సాగాలని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు.వడ్డెర సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని నరసరావుపేట రోడ్డులో ఏర్పాటుచేసిన వడ్డే ఓబన్న విగ్రహాన్ని శుక్రవారం ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆవిష్కరించారు. వడ్డెరలు ఎప్పుడు టిడిపికి వెంటే ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాలకు చెందిన బీసీలు ఐక్యంగా టిడిపికి అండగా నిలిచారని, తెలుగుదేశం పార్టీ అంటేనే బీసీల పార్టీ అని తెలిపారు. బీసీల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని, బీసీ రక్షణ చట్టం కూడా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకురాబోతుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు తన్నీరు ఆంజనేయులు, మాజీ రాష్ట్ర ఫెడరేషన్ చైర్మన్ దేవల మురళి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెపు ముసలయ్య, వినుకొండ వడ్డెర సంఘం నాయకులు, ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.



## యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రశ్నావళి పుస్తకాల పంపిణీ

**ముప్పాళ్ళ, మేజర్ న్యూస్ :**

మండల కేంద్రంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 103 మంది పదవ తరగతి విద్యార్థులకు యూటీఎఫ్ రూపొందించిన మాదిరి ప్రశ్నా పత్రాల పుస్తకాలను అందించారు శుక్రవారం జరిగిన ఈరోజు కార్యక్రమంలో అదే పాఠశాల పూర్వ విద్యార్థి నాగ బో తు పరమేశ్వర రావు, ఉదయ పాఠశాలలో గణిత ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న కొర్రపాటి లక్ష్మీనారాయణ లు రూ. 10 వేల విరాళంతో విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేంద్రమ్మ, నాగశ్రీ, యుటిఎఫ్ నాయకులు ముప్పా సురేష్, లక్ష్మీనారాయణ, సుబ్బారావు, విజయ్ షరీఫ్,పాషా తదితరులు పాల్గొన్నారు.



# సావిత్రి బాయి పూలే ఆలోచనలే మాకు స్ఫూర్తి

**శాసనమండలి సభ్యులు, స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు లేళ్ళ అప్పిరెడ్డి**

**విద్యార్థినులకు దుప్పట్లు పంపిణీ చేసిన స్ఫూర్తి ఫౌండేషన్**

**గుంటూరు మేజర్ న్యూస్:**

సామాజిక రుగ్మతలు రూపుమాపి, స్త్రీ సమానత్వ సాధనకై తన జీవితాంతం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే అని శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు లేళ్ళ అప్పిరెడ్డి కీర్తించారు. నాడు ఆమె వేసిన తొలి అడుగులే నేడు మహిళలు అన్ని రంగాల్లో వేస్తున్న ముందడుగులుగా ఆయన అభివర్ణించారు. ఆమె ఆశయ సాధనే స్ఫూర్తిగా తీసుకుని స్ఫూర్తి ఫౌండేషన్ ద్వారా విద్యా కాంతులతో పేదరికపు చిమ్మ చీకట్లు తొలగించేందుకు తమ వంతు కృషి చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.భారత దేశ మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా మహిళా ప్రగతి ప్రాంగణంలోని ఎస్టీ బాలికల వసతి గృహంలో స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. దీనికి ముందుగా సావిత్రి బాయి పూలే చిత్రపటానికి ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ ముఖ్య నేతలు, కార్పొరేటర్లతో కలిసి బాలికలకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, భారతదేశంలో మహిళా విద్యకు పెద్దపీట వేస్తూ అట్టడుగు వర్గాలకు చెందిన స్త్రీలు చదువుకునేందుకు ఆమె పాఠశాలలు ప్రారంభించి దాని సాఫల్యం కోసం సత్యశోధక సమాజాన్ని స్థాపించిన ధీరోదాత్తురాలుగా సావిత్రి బాయి పూలేని కొనియాడారు. బాల్య వివాహాలను నిర్మూలించడం, మూఢనమ్మకాలను రూపుమాపటంతో పాటు వితంతు



పునర్వివాహం కోసం అహరహరం శ్రమించిన సావిత్రి బాయి పూలే దేశం గర్వించదగ్గ శక్తివంతురాలని పేర్కొన్నారు. మహిళా సాధికారతకు నిలువెత్తు నిదర్శనమన్నారు.అణగారిన వర్గాలు, ప్రత్యేకించి మహిళలు సమాజంలోని మిగిలిన వారితో సమానంగా హక్కులు, గౌరవం పొందడానికి విద్య మాత్రమే సరైన మాధ్యమం అని విశ్వసించడమే కాక విద్య మరియు అక్షరాస్యత రంగంలో మహిళల అభ్యున్నతి కోసం.. మహిళా విద్యను ముందుకు తీసుకెళ్ళడం కోసం.. కృషి చేసిన సావిత్రి బాయి పూలే జయంతి ఈ తరంలో చదువుతున్న విద్యార్థినులందరికీ ఎంతో ముఖ్యమైన రోజని ఆయన వ్యాఖ్యానించారు. అంతటి ప్రాధాన్యత గల సావిత్రి బాయి పూలే జయంతిని విద్యార్థినుల సమక్షంలో జరుపుకోవడం సంతోషించదగ్గ అంశమని ఆయన అభిప్రాయపడ్డారు. సావిత్రి బాయి పూలే ఆలోచనల మేరకు ఆమె ఆశయాలను సాధించే క్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ ఎళ్ళవేళలా ముందుంటుందని లేళ్ళ అప్పిరెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి బందా రవీంద్రనాథ్, కార్పొరేటర్లు అడకా పద్మావతి, అచ్చాల వెంకటరెడ్డి, షేక్ రోషన్, ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి), గురవయ్య, పాపతోటి అంబేద్కర్, దూపాటి వంశీ, పడాల సుబ్బారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, గీతా మందిరం ఛైర్మన్ వెలుగూరి రత్నప్రసాద్, మాదిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరిశపోగు శ్రీనివాసరావు, నూనె ఉమామహేశ్వరరెడ్డి, కాకి శ్రీను, సురసాని వెంకటరెడ్డి, బెంజిమన్, సింగు నరసింహారావు, చల్లా కోటి, వెంకటరమణ, బాజీ, ఆలా కిరణ్, సుబ్బరాజు, రత్నకుమారి, రమణి, దుర్గ, ప్రసన్న, సుశీలరావు తదితరులు పాల్గొన్నారు.

---

## మంత్రి నారా లోకేష్ ను కలిసిన మాత్రపు జెస్సీరాజ్ కుటుంబం

**స్కేటింగ్ క్రీడాకారిణి జెస్సీరాజ్ ను అభినందించిన మంత్రి**

**అన్ని విధాల సహకారం అందిస్తామని భరోసా**

**తాడేపల్లి , మేజర్ న్యూస్:**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా ప్రధానమంత్రి రాష్ట్రీయ బాలపురస్కార్–2025 అవార్డు అందుకున్న గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన స్కేటింగ్ క్రీడాకారిణి మాత్రపు జెస్సీ రాజ్ కుటుంబంతో కలిసి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ను ఉండవల్లిలోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. స్కేటింగ్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరచి బాలపురస్కార్ అవార్డు అందుకున్న జెస్సీరాజ్ ను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.

## క్రేజీ బాయ్స్ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం..

**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్**

పిడుగురాళ్ల పట్టణంలోని స్థానిక కళ్యంటౌన్ షిప్ నందు భార్గవ నాయుడు ఫ్రెండ్స్ సర్కిల్ క్రేజీ బాయ్స్ ఆధ్వర్యంలో కన్నెగంటి భార్గవ నాయుడు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం నాడు ఈ టోర్నమెంట్ ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమానికి పిడుగురాళ్ల పట్టణ టౌన్ సిఐ వెంకటరావు ముఖ్య అతిథిగా విచ్చేసి టోర్నమెంట్ ని ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా టౌన్ సిఐ వెంకట్రావు మాట్లాడుతూ



క్రీడలు అనేవి సమాజంలో వ్యక్తుల మధ్య ఐకమత్య భావాన్ని పెంపొందిస్తాయి అంతే కాకుండా దేశం యొక్క కీర్తిని ప్రపంచం నలుమూలల విస్తరిస్తాయని , పిడుగురాళ్ల పట్టణంలో జరిగే క్రీడలకు నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలియజేశారు.ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణం క్రికెట్ సీనియర్ క్రీడాకారులైనటువంటి స్కాలర్స్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ ఆవుల జనార్దన్ రావు , హెచ్.ఎం.టీవి జర్నలిస్ట్ కొమ్మా మహేష్ కుమార్, 10టీవీ జర్నలిస్ట్ నాదెండ్ల రమేష్ నాయుడు, గోపి నాయక్, భార్గవ్ నాయుడు, కుటుంబ సభ్యులు క్రేజీ బాయ్స్ సన్నీ ,జానీ ,రవి, సద్దాం, గఫూర్, రత్నం, వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తాం

### నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

**నగర పాలక సంస్థ,మేజర్ న్యూస్:**

గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 13, 14, 15 తేదీల్లో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా, తెలుగు సంప్రదాయాలను నేటి తరానికి తెలియచేసేలా నగర ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంస్థల సహకారంతో నిర్వహిస్తామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం గుంటూరు పశ్చిమ ఎంఎల్ఏ గల్లా మాధవితో కలిసి బృందావన్ గార్డెన్స్ లోని ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియంలో సంక్రాంతి సంబరాల ఏర్పాట్లపై ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియంలో తెలుగు సంస్కృతి, సంప్రదాయాలతో 3 రోజుల పాటు సంక్రాంతి సంబరాలను నిర్వహించనున్నామన్నారు. ఎంఎల్ఏ గల్లా మాధవి ఆధ్వర్యంలో చిన్నారుల నుండి పెద్దల వరకు ప్రతి ఒక్కరినీ అలరించేలా సంబరాలను రూపొందిస్తున్నామని, కార్యక్రమాల వివరాలు త్వరలో తెలియచేస్తాన్నారు. సంబరాల నిర్వహణకు అధికారులు, నగర ప్రముఖులతో నిర్వహణ కమిటిని




కూడా ఏర్పాటు చేస్తామన్నారు. సంబరాలు జరిగే స్టేడియంలో మౌలిక వసతుల కల్పనకు త్వరగా చర్యలు తీసుకోవాలని డిఈఈని ఆదేశించారు. సంబరాల్లో నగర ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఎంఎల్ఏ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం జరిగే తొలి సంక్రాంతి సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలన్నారు. సంబరాల్లో పాల్గొనే ప్రజలకు ఏ ఇబ్బంది లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సంబరాల్లో బొమ్మల కొలువు, చేనేత వస్త్ర ప్రదర్శన స్టాల్ కూడా ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. సంబరాల్లో సాంప్రదాయకంగా, సంస్కృతిని చాటేలా ప్రతి ఒక్కరూ ఆనందంగా పాల్గొనేలా కార్యక్రమాలు రూపకల్పన చేయాలని సూచించారు.సమావేశంలో డిప్యూటీ మేయర్ షేక్ సజిలా, అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, సిటి ప్లానర్ రాంబాబు, డిసిపి సూరజ్ కుమార్, సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, కార్పొరేటర్లు మానం పద్మశ్రీ, ఈరంటి వరప్రసాద్, స్టేడియం మాజీ అధ్యక్షులు డి.శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ ముత్తినేని రాజేష్, లాల్ వజీర్, గురు దత్ తదితరులు పాల్గొన్నారు.

---

## ఘనంగా మున్నంగి రత్నారెడ్డి జన్మదిన వేడుకలు

చిలకలూరిపేట మేజర్ న్యూస్ :

టిడిపి నాయకులు మున్నంగి రత్నారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి శుక్రవారం పట్టణంలోని యనార్టీ సెంటర్లోని గిరిజన సంఘం కార్యాలయంలో పలువురు ప్రజా సంఘాల నాయకులు నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిత్యం వార్డులోని ప్రజల సమస్యల పై తనదైన శైలిలో పరిష్కారం చేసి వారి హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న రత్నారెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నాయకులు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో బి. శ్రీను నాయక్, పాలపర్తి శ్రీనివాసరావు, కొండ్రముట్ల నాగేశ్వరరావు, నేలం యేసు రాజు, జూపూడి రంజిత్, సుంకర ఆనంద్ బాబు, ప్రత్తిపాటి చిన్న, యం. వెంకటేష్ నాయక్, చుండూరి ఆనంద్ బాబు, పుట్టా వెంకట బుల్లోడు తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.